Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL. 31. THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 12-9-1944 No. 132

భారత సమస్యల పరిష్కారము

మూడు రాజ్యాలప్రతినిధులతో పంచాయతీ

ఇండియా లీగ్ అధ్యక్షులు జె. జె. సింగుగారి ప్రకటన

న్యూయార్కు, సెప్టెంబరు 10: అమెరికాలోని ఇండియాలీగు అధ్యక్షుడు సర్దార్ జె. జె. సింగుగారు నేడొక ప్రకటనగావిస్తూ భారతసమస్యలను పరిష్కరించుటకై అమెరికా రష్యాచైనా ప్రతినిధులతో ఒక పంచాయతీసంఘమును స్థాపించవలయుననియు, ఆ సంఘమును వెంటనే భారతదేశానికి పంపవలెననియు సూచించిరి.

ఈ పంచాయితీ సంఘంవారు చేయవలసిన పనులను వివరిస్తూ సింగుగారు ఇట్లు చెప్పి:—

(1) బ్రిటిషువారికి భారత సంస్థానాధీశులకు ప్రస్తుతమున్న సంబంధాలను సమగ్రంగ పరిశీలించి ప్రజాయత్త ప్రభుత్వము ననుభవించు భారతదేశంలో వారి కుండవలసిన స్థానం గూర్చి ఈ సంఘంవారు సలహా ఇవ్వవలెను. (2) ఈలోపుగ గాంధి జిన్నాలకు బొంబాయిలో ఒడంబడికకుదరకున్న మహమ్మదీయసమస్య అల్పసంఖ్యాకుల సమస్యను వీరు పరిశీలించి వాటి పరిష్కారానికై సూచనలు గావింపవలెను. (3) యుద్ధానంతరం ఒక స్వతంత్ర రాజ్యంగ మిత్రరాజ్యాలలో తనకు అర్హమగు స్థానాన్ని భారతదేశం పొందుటకు అనువరింపవలసిన కార్యవిధానం విషయమై బ్రిటిషు ప్రభుత్వమునకు భారతప్రజలకును యీ సంఘంవారు మధ్యవర్తిత్వం సలుపవలెను.

ఇట్టి పని జరిగినగాని భారత అవమానం భవం అంతమొందదు. భారత దేశమునకు స్వాతంత్ర్యం లభించిన జపాను యుద్ధత్వరలో ముగియగలదనియు ప్రపంచంలో సుస్థిరమగు శాంతి ఏర్పడుటకు సాధనమగుననియు చెప్పవలసియున్నది.

బర్మా యుద్ధరంగం

బ్రిటిష్ప్రభుత్వం వైఖరిగూర్చి ఫిలిప్సుగారి విమర్శకు ప్రత్యుత్తరంగా బ్రిటిషు ప్రభువుల ప్రచారణశాఖవారు గావించిన ప్రకటనను సింగుగారు ఖండిస్తూ ప్రతి అంశానికి ప్రత్యుత్తరమిచ్చిరి. రష్యా యుద్ధరంగం అనంతరం పెద్దదిగ చెప్పవలసిన యుద్ధరంగం బర్మారంగమనియు ఇచ్చట 700 మైళ్ళ ముఖమున యుద్ధము జరుగుచున్నదనియు, ఈయుద్ధంలో బ్రిటను అమెరికా, ఇండియా, చైనా సేనలు పాల్గొనుచున్నవనియు బ్రిటిష్ ప్రభుత్వపు ప్రచారణశాఖవారు గావించిన ప్రకటనను ఖండిస్తు సింగుగారిట్లు వ్రాయుచున్నారు:—

బర్మాలో 700 మైళ్ళ ముఖమున యుద్ధము జరుగుచున్నదనుమాట కేవలము మభ్య. ఎత్తైనకొండలు దట్టమైన అడవులతో బర్మా నిండియున్నది. గస్తీదళాలు కూడ ఈ కొండలు అడవులుదాటుట కష్టం. రష్యావైనక పెద్దదని చెప్పబడిన ఈయుద్ధరంగం నిజంగ చాలా సంకుచితమైనది. జపానుపై బ్రిటిషువారింతవరకు ఒక పర్యాయమే యుద్ధానికి గడచిన 1942-43 సంవత్సరంలో అంకానను దండయాత్ర జరగడం దానిపరిణామ ఫలితాలు అందరికి తెలియేయున్నది. జపానువారే భారతదేశంపై దండయాత్ర ప్రారంభింపనిచోట బర్మారంగమే ఏర్పడియుండదు. జపానువారిని సజంగ ఎదిరించి పోరాడుచు పీడించుచున్నది. అమెరికావారనియు అమెరికాయుపకులే టులాన, గువాం పైపాన దీవులలో జపానువారిని ప్రతిఘటిస్తు తమ ప్రాణములను ధారపోయుచున్నారనియు గ్రహింపవలెను. మధ్యబర్మాలో యుద్ధం సాగించుచున్న జెనరలు స్టిల్వెల్ గారి సేనలలో అమెరికా చైనా సైనికులున్నారు. ఈ ప్రాంతాలలో జరుగుచున్న యుద్ధ చర్యలలో బ్రిటిషు సేనలు పాల్గొనుటలేదు.

అట్లాంటికు ఛార్టరు

బ్రిటిషు ప్రచారణశాఖ వారి ప్రకటనలో అట్లాంటికు ఛార్టరుకు సంబంధించిన భాగములు గూర్చి సింగుగారిట్లు చెప్పి:—

అట్లాంటికు ఛార్టరునందు నిర్వచింపబడిన సిద్ధాంతములకు అనుగుణ్యంగా నే భారతదేశంలో బ్రిటను విధానమున్నదనియు కొన్ని సందర్భాలలో బ్రిటిషు విధానం ఈ సిద్ధాంతాలకు మెరుగుపెట్టు విధంగ వున్నదనియు చెప్పబడినది. ఈవర్ణన సత్యమునకు విరుద్ధముగనున్నది. అట్లాంటికు ఛార్టరనందు నిర్వచింపబడిన సంపూర్ణ స్వాతంత్ర్య పాక్కు భారతదేశమునకున్నట్లు బ్రిటిషువారి ప్రకటనలలో ఎక్కడ కనుపడుటలేదు. అట్లాంటికు ఛార్టరులోని సిద్ధాంతములను భారత దేశానికి అన్వయింపదేయు విషయమున చర్చిలుకు ఎట్టి అభ్యంతరము లేకున్న చర్చిలుగారు మాట సులభంగ చెప్పవచ్చును చర్చిలుగారే స్పష్టంగ ఇట్టి ప్రకటన గావించిన వారి సద్భావాన్ని భారతీయులు ఇతర రాజ్యాలవారు నమ్మెదరు.

భారత సైనికులు కేరలం తమ జీతాలకోసం యుద్ధంచేయుచున్నారను విషయమై సింగుగారు మాట్లాడుచు భారత సైనికులు యుద్ధరంగంలో తమదేహబలమును బుద్ధిబలమును ఉపయోగించుచున్నారు గాని వారి మనస్సుమాత్రం వేరొకచోట యున్నదనికి.

రష్యా జపాను సంబంధములు

వాటి అంతరార్థముపై స్పెయినుపత్రిక విమర్శ

మాడ్రిడ్, సెప్టెంబరు 9: రష్యా, జపానుసంబంధములను గురించి తీవ్రవిమర్శ చేయుచూ ఎ. బి. సి. అను పత్రిక శనివారం తన సంపాదకీయములో ఈ విధముగ వ్రాయుచున్నది: "పశ్చిమ ప్రపంచానికి రష్యా ప్రమాదముతో జపాను ప్రమాదముకూడా అంతగానేయున్నది." కమ్యూనిజానికి ప్రతికూలంగా జపానుచేసే ప్రకటనలన్నీ పశ్చిమ ప్రపంచాన్ని మభ్యపెట్టటానికి ఉద్దేశింపబడినవి. తమకు భేదాభిప్రాయాలున్నవని చెప్పినా జపానులో రష్యా వర్తక వ్యాపారములు ఎక్కువ చేసికొనుచునే యున్నది అని ఈ పత్రిక వ్రాయుచున్నది.

"విచిత్రమైన వారి మైత్రికి కారణమేమిటి? ప్రాచ్యఆసియా ప్రదేశముల జపానువర్ణించు న్యూత్రానికి అర్థమేమిటి?" అని ప్రశ్నించి ఈ క్రింది సమాధాన మిస్తున్నది: "తూర్పుఆసియా, ఆర్థిక, సైనిక సంపదల ఆధిపత్యమును పొందటానికి జపాను కోరుచున్నది. ఆసియాలోని మిగిలిన భాగంపైన ఆధిపత్యం వహించటానికి రష్యా కోరుచున్నది జపాను క్రైస్తవ రాజ్యములను, అమెరికాను, స్పెయిను అమెరికాను వ్యతిరేకముగా తన విదేశాంగ విధానమును నడుపుచున్నది. రష్యా, తూర్పు యూరపుపైన మధ్యప్రాచ్యముపైన కన్ను వేయుచున్నది. క్రైస్తవ రాజ్యములకు ఎప్పుడూ ఏర్పడని గొప్ప ప్రమాదము ఈఏషియా సాకులవల్ల ఏర్పడుతున్నది"

"పోర్చుగీసు పైగూరు ద్వీపములను జపాను ఆక్రమించినపుడు మాకు ఎక్కడ లేనిబాధ కలిగినది. వారు ఫిలిప్పైన్సు ఆక్రమించినపుడు మా ఆత్మ కమిలిపోయినది. స్పెయినుభావ శాస్త్రలికు సంస్కారములను తొలగించ దలచినదని మేము విన గానే మాకు ఆవేశములో ఒళ్లు తెలియలేదు. యూరపుసంస్కారమును, క్రైస్తవ జీవితవిధానమును, నిర్మూలింప జపాను నిశ్చయించుకొన్నట్లు పై విధానమువల్ల వ్యక్తమవుచున్నది." రాయిటర్.

జర్మను ఆధిపత్యమున బల్గేరియన్ ప్రభుత్వము

లండన్, సెప్టెంబరు 10: బల్గేరియా కు జర్మనీకి గల ఒడంబడిక అనుకూల్యములు యథావిధిగా సాగి, బలపడుటసగాను బల్గేరియన్ మితవాద సోషియలిస్టు, 65 ఏండ్ల వయస్కుడైన అలెగ్జాండరు సాన్‌తాఫ్ నాయకత్వాన బల్గేరియా జాతీయప్రభుత్వ మనునది జర్మనీ యాజమాన్యమున ఏర్పడినట్లు జర్మనీ విదేశవార్తా సంఘము ప్రకటించినది. రాయిటర్.

బ్రిటను కోస్తాపైకి జర్మను పెద్దబారు ఫిరంగి కాల్పులు

లండన్, సెప్టెంబరు 11: నిన్నటిదినం సాయంకాలం 15 నిమిషములకాలం బ్రిటను కోస్తా ప్రాంతమున తెలిపిలేని ఫిరంగి గుండ్లు ప్రేలుడుధ్వని వినబడెను. ఇంగ్లీషు ఛానలు రేవులు పోరాటం ప్రారంభమైన పిమ్మట ఇంతటి భీషణధ్వని ఇంతవరకు వినపడియుండలేదు. ప్రేలిన ఫిరంగి గుండ్లు సేలమీద పడలేదు. ఇంగ్లీషుఛానెలులోని నౌకలపై ఈ గుండ్లు ప్రేల్చబడెనేమో తెలియకున్నది. ఫ్రాన్సురేవు నగరం బోలోనకు పశ్చిమపు దిక్కునుండి కనే ప్రాంతంనుండి ఈ ఫిరంగిగుండ్లు ప్రేల్చబడెనని ఊహింపబడుచున్నది.

టింగుచౌంగ్‌లో జపాను సేనల దుస్థితి

చుంకింగు, సెప్టెంబరు 10: సాల్వీనదికి పశ్చిమపుటొడ్డునయున్న టింగుచౌంగు నగరంలోని జపానుసేనలు నగరపు తూర్పు కొనకు తొలిగి వేయబడుచున్నవనియు నగరం ఎనిమిది 7 భాగములు చైనా సేనల వశమైనదనియు చైనాసైనిక కేంద్ర ప్రకటన తెలుపుచున్నది.

విదేశములలో జర్మనీ దాచిన సొత్తు

బయటపెట్టుటకు అమెరికా ప్రయత్నము

వాషింగుటను, సెప్టెంబరు 9: జర్మనీ ఆక్రమిత దేశాలలో దోచినసొత్తును ఇతర జీతములలో దాచి ఉన్నదనీ, దానినితెలిసికొని బయటపెట్టుటకు అమెరికా విదేశార్థికశాఖకు చెందిన కొంతమంది బయలుదేరి లండనుకు వెళ్లబోతున్నారు. అక్కడున్న యూరపు ప్రవాసప్రభుత్వములతో ప్రథమముగా సంప్రతించెదరు. ఆతరువాత స్టాక్‌హోమ్, లిస్బన్, జూరిచ్, మాడ్రిడ్ అంకారాలకు వెళ్లి పిమ్మట లాటిన్ అమెరికాలకు పోయెదరు. జర్మనులు దాదాపు వెయ్యి మిలియను డాలర్ల ఆస్తులను విదేశాలకు పంపిరనిఅనుకుంటున్నారు. అమెరికాకు కూడా పదిమిలియనుడాలర్లకు పంపిరనీ, అందువల్ల సొంతదారు ఎవరో స్పష్టంగా తెలిసేవరకు విదేశ "సెక్యూరిటీలను" "బ్లాక్"చేయవలసినదని న్యూయార్కు స్టాక్ ఎక్సేంజి వారికి తెలియజేయడమైనది. రాయిటర్.

జిన్నాకు గాంధిజీ సందేశం?

లీగ్ నాయకుని ఇంటికి ప్యారిలాల్ ప్రయాణం

నాయకుల మధ్య సంభాషణలు రేపంతా జరుగును

బొంబాయి, సెప్టెంబరు 11: మహాత్మా గాంధి, మహమ్మదాలీ జిన్నాగార్లు నేటి సాయంకాలపు సమావేశానికై తమ తమ నివాసాలలో సిద్ధపడుతూ వున్నారు. ఈ సంప్రదింపులలో ముఖ్యమైన సంభాషణ రేపటిదినం జరుగుతుందనిన్నీ, రేపంతా ఈ సంభాషణలకోసం ప్రత్యేకించబడినట్లున్నూ అపోసిషన్ బెంచ్ ప్రెసువారికి తెలుస్తున్నది. శనివారం నాడు మూడుగంటలసేపు జరిగిన సంభాషణగానీ, నేడు జరగబోయ్యేసంభాషణలుగాని ఉభయులు పరస్పరం ఒకరి అభిప్రాయాలూకరు గ్రహించేటందుకు ఉపకరించే ప్రారంభదశను సూచించునట్టివి.

శనివారంనాడు జరిగిన సంభాషణల సారాంశాన్ని గాంధి మహాత్ముడు రాజగోపాలాచారి కొక్కరికి మాత్రం తెలియపరచినారట. ఇది తప్ప, గాంధిజీగాని, జిన్నాగారుగాని ఈ సంభాషణలను గురించి మరొకప్రాణి కెవ్వరికీ తెలియనివ్వలేదు. జిన్నాగారితో మాట్లాడి వచ్చిన పిమ్మట మహాత్ముని సందర్శించిన తక్కిన కాంగ్రెసునాయకులకు కూడా ఈ విషయమై ఆణుమాత్రమూ తెలియనట్టున్నది. సంభాషణల స్వభావ మేవిధంగా వున్నదీ సూచనగానైనా బయటపెట్టటానికి శ్రీ రాజగోపాలాచారిగారు ఇష్టపడటంలేదు. సంప్రదింపులు చిట్టచివరకు వచ్చేవరకు ప్రతికావిలేఖరులు గాని, ప్రజలుగాని ఓపికపట్టి వుండవలసిందని వారు సలహా యిస్తున్నారు.

గాంధిమహాత్ముకు నేడు ముస్లిలీగు నాయకుడికి ఏదైనా ఉత్తరం పంపిదునైనా! అని గాంధిజీ బసలో చేరిన పత్రికావిలేఖరులు ప్రశ్నించు కుంటున్నారు. మహాత్మ గాంధిగారి కార్యదర్శి శ్రీ ప్యారీలాల్ ఇవాళ మాంటుప్లెజంట్ రోడ్డుపైన కారులో జిన్నాగారి ఇంటివైపు వెళ్లారు. ఇదికేవలగాంధిజీ, జిన్నాగారికిఉత్తరంవ్రాసి పంపారన్నవూహకు మరొక ఆధారంలేదు ఈ వూహ ఎంతవరకు నిజమైందీ గట్టిగా చెప్పటానికి వీలులేదు.

నేటి సాయంకాలపు ప్రార్థనలకుగాను

(2-వ పేజీ చూడుడు)

కీ॥శే॥ దండునారాయణ రాజుగారు

తంజావూరిజైలులో మరణం

ఏలూరు, సెప్టెంబరు 1: పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ దండు నారాయణరాజుగారు (యస్ యల్. ఎ) తంజావూరు జైలులో గుండె ఆగిపోయి చనిపోయిరని తెలియజేయుటకు చింతిస్తున్నాను. వీరభార్యను ముగ్గురుకుమార్తెలను బంధుమిత్రాదులను దుఃఖసాగరమున ముంచిరి. 1942 ఆగస్టునుండి నారాయణరాజుగారు డిటెన్యూగా వుంటున్నారు.

జీవిత సంగ్రహం

నారాయణరాజుగారు ఈ మండలానికీ రాష్ట్రానికీ దేశానికీ అనేకవిధాల సేవ చేశారు. వీరి జననం 1889 లో. చనిపోవు నప్పటికి వీరికి 55 ఏండ్ల వయసు. 1920 లో వీరు న్యాయవాదివృత్తిని వీడి దేశసేవకై కంకణబద్ధులైరి. దాదాపు పాతికేండ్లు సేవానిరతులై మాతృదేశారాధన చేశారు. 15 ఏండ్లు పశ్చిమగోదావరి జిల్లాకాంగ్రెస్ సంఘాధ్యక్షులుగా వుండిరి. సత్యాగ్రహోద్యమములో పాల్గొని కారాగృహశిక్ష ననుభవించారు. 1927 నుండి 1930 వరకు తత్పశ్చాత్ తిరిగి కాంగ్రెస్ పక్షాన శాసనసభ్యులుగా ఎన్నుకోబడిరి. 1926 నుండి 1931 వరకు కృష్ణా, గోదావరి మండలముల రీసెటిల్మెంటు విరుద్ధ ఆందోళనలో నాయకత్వం వహించిరి. రీసెటిల్మెంటు విచారణ సంఘమునకు కార్యదర్శిగా పనిచేసిరి. 1936 నుండి 1938 వరకు కాంగ్రెసుపక్షమున పశ్చిమగోదావరి జిల్లాబోర్డు సభ్యులుగా వుండిరి. 1934 నుండి 1939 వరకు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులుగా వ్యవహరించిరి. (స్వ. వి.)

డా॥ రాజేంద్రప్రసాద్ విడుదలౌతారా?

పాట్నా, సెప్టెంబరు 10: ఉత్తర బీహారు లీపుకు సంబంధించిన ప్రముఖ బృందములో డా॥ రాజేంద్రప్రసాదుగారు తప్పక త్వరలో విడుదలౌతారని అనుకుంటున్నారు. ఒక పత్రికాప్రతినిధుల సభలో, డా॥ ప్రసాదుగారి విడుదల నా చేతుల్లో లేదని గవర్నరుగారు చెప్పారు. కానీ, బీహారు సెడిషను రిలీఫుట్రస్టు యొక్క నిధులను విడుదలచేసి, సహాయకార్యాలు ప్రారంభింప బడిన డా॥ రాజేంద్రప్రసాదుగారు ఈ కార్యాలు జరిపిన ప్రజలకు నమ్మక మెక్కువౌతుంది. గవర్నరు రాంచికి వచ్చినప్పుడు, సెంట్రల్ రిలీఫ్ ఫండువిడుదలకావచ్చునని తెలియవచ్చినది.

జర్మనీ సరిహద్దు పట్టణంపై మిత్రఫిరంగి కాల్పులు

డెన్మార్కునుంచి అదనపు జర్మన్ సేనలు

న్యూయార్కు, సెప్టెంబరు10: బెల్జియం – జర్మనీ సరిహద్దుకు దాదాపు 500 గజాల దూరంలోవున్న బిల్డ్‌చెన్ అనే జర్మన్ పట్టణంపై ఈ రోజు మధ్యాహ్నం 3-20 గంటలకు మిత్ర ఫిరంగులు కాల్పులు సాగించినవని ప్రథమసైన్యం (అమెరికన్)తో వున్న ఒక అమెరికన్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

బెల్జియంలో ఘెంట్, ఆంట్వెర్ప్ పట్టణాలమధ్య జర్మనుసేనలు తీవ్రమైన ప్రతిఘటననే సాగిస్తున్నవని 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన. బ్రిటిషు ద్వితీయ సైన్య పురోగమనాన్ని అరికట్టి, ప్రతిఘటించడానికి జర్మనులు డెన్మార్కునుంచి అదనపు బలాలను తెచ్చారు.

అమెరికన్ ప్రథమ సైన్యం హాలెండుకు 16 మైళ్లలోనూ, జర్మనీ సరిహద్దుకు 25 మైళ్లలోనూవున్న హాసెల్ట్ అనేపట్నాన్ని పట్టుకున్నది. మిత్రసేనలుప్రస్తుతం ఆల్బర్టు కాల్వ తూర్పు ఒడ్డున కాలూని నిల్వగలిగినవి.

హాసెల్ట్ పట్టణం ఆల్బర్టుకాల్వకు సరిగా దక్షిణంగా వున్నది. అనేక రహదారులకు కూడలి. బెల్జియం-హాలెండులకు మధ్యగా వున్న మాస్ట్రిక్టుకు పశ్చిమంగా వున్నది.

2-వ పేజీ చూడుడు

గంటకు 900 మైళ్ల వేగంగల విమానం

జర్మనులు ఉపయోగించారు

లండను, సెప్టెంబరు 10: ఆల్బర్టుకాల్వ వద్ద జరిగిన యుద్ధంలో జర్మనులు కొత్త రకం విమానాన్ని ఉపయోగించారని తెలుస్తున్నది. దీనికిరెండు ఇంజన్లువుంటవి. ఇది గంటకు 700 మొదలు 900 మైళ్ల వేగంతో పోగలదు. మిత్రవిమాన విధ్వంసక ఫిరంగులు దీన్ని కిందికి కూల్చివేసినవి.

నైరుతిఫ్రాన్సులో సైనికశాసనం

నైరుతిఫ్రాన్సులో జిరాండీ, లాండిన్, బాసెస్ పిరనీస్ అనే మండలాలలో సైనిక శాసనం అమలుపరచబడింది ఫ్రెంచి గోరిల్లా సేనలు రేడియో ప్రకటిస్తున్నది.

చిన్న మొత్తములను మిగులబెట్టు క్రమపద్ధతి

దేశమునకు నేషనల్ సేవింగ్సుకంటె కష్టకాలములో అక్కరకు వచ్చు ఉత్తమమైన రక్షణ సాధనము మరియొకటి లేదు.

మిగిల్చి అరువొసంగుడు

దాచిపెట్టవద్దు - ఖర్చు చేయవద్దు

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లుకొని మీధనమును రు 10 ను 15 గాను; 100 ను 150 గాను; 1000 ను 1,500 గాను; 5000 ను 7,500 గాను వృద్ధిపరుచుకొనుము.

గమనింపుడు:—

(ఏ) స్థానికాధికారులు (1897 జనరల్ క్లాజెస్ ఆక్టులో నిర్వచింపబడిన ప్రకారము) రిజిస్టర్డు కో-ఆపరేటివు సొసైటీలు యిపుడు నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లలో ఒకలక్ష రూపాయలవరకు పెట్టుబడిపెట్టవచ్చును.

(బి) షెడ్యూల్డు బ్యాంకులుగాని, ప్రావిన్షియల్ కో-ఆపరేటివు బ్యాంకులుగాని, మైనారిటిచాటిన క్లయింటుకిరవుగాని, మైనరుకిరవుగాని, యిక్కాప్పారేటెడ్ జాయింటుకిరవుగాని, యిరవు ఆసోసియేషన్ కిరవుగాని, ఒక్కక్కవిషయములో రు 5000/-ల వరకు పెట్టుబడిపెట్టవచ్చును.

(సి) నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు యిప్పుడైనా గవర్నమెంటు స్టేట్ అఫీషియల్‌కు పెన్షనుగా ట్రాన్సఫరు చేయవచ్చును.

(డి) ఇకపంటాన్సనిమిత్తమై దీనిపై వచ్చే ఆదాయం "ముత్తం రాబడి"లో చూపకక్కరలేదు. ఇలక్రాత చేకూరు రాబడిమీద వేయబడే యింకంటాక్సు పన్నుకేటు, యీ నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లమీద వచ్చే ఆదాయము యేమాత్రము హెచ్చింపరు.

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును. వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా, సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA, C. D. T. Post Box 34, DELHI.

ట్రాన్సిల్వేనియా ప్రధాన నగరం రష్యావశం

జర్మను సరిహద్దులవైపుకు రష్యనుల పురోగమనం

మాస్కో, సెప్టెంబరు 10: బ్రిటను అమెరికా సేనలు ఫ్రాన్సుమీదుగ జర్మని పశ్చిమ సరిహద్దులు సమీపించుచుండ, రష్యా సేనలు జర్మని తూర్పు సరిహద్దులవద్ద సర్వసన్నాహములను గావించుకొని జర్మని మధ్యభాగంపై దండయాత్రకు సిద్ధమైనవి. మిత్రపక్ష ప్రతిఘటనకు సిద్ధమైన రష్యాగస్తీదళాలు ఇప్పటికే జర్మని సరిహద్దులు దాటినవి. పెద్దయెత్తున దండయాత్ర జరుపుటకై తూర్పుప్రుషియా సరిహద్దులవద్ద చేరియున్న సోవియటు సేనలను బలపరుపకడచిన 24 గంటలలో మరికొన్ని కొత్త దళాలు ఈ ప్రాంతానికి పంపబడినవి. దక్షిణాన జెనరలు మాలినోవస్కీగారి సేనలు ట్రాన్సిల్వేనియా సమీపించుచున్నవి. మరొక రష్యాసైనికదళం ట్రాన్సిల్వేనియా ప్రవేశించి ప్రధాననగరాన్ని స్వాధీనపరచుకొనినట్లు నేటివార్తలు తెలుపుచున్నవి.

మార్షలు టిటోతో సేనలు రష్యా సేనలతో కలిసి యుగోస్లావియాలో పురోగమనం సాగిస్తున్నవి బాల్కను రాజ్యముల ద్వారా జర్మని దక్షిణపు సరిహద్దులవద్ద రష్యా సేనలు చేరుకొనుట అసంభవమని నాజీలు ఇంతవరకు తలంచుచుండిరి. కాని నేడు రష్యనులు బాల్కను రాజ్యాలన్నింటా త్వరితగతిని పురోగమనం సాగిస్తు జర్మని దక్షిణ సరిహద్దులు సమీపించుచున్నవి.

తూర్పు ప్రుషియా

రష్యా టాంసుదళాలు క్రొన్సోనగరం ప్రవేశించినవని వార్త వచ్చినది. ఈ నగరం ప్రెజెమిస్‌కు పశ్చిమంగ 45 మైళ్ల దూరములోని పాత జెకోస్లోవేకియా సరిహద్దులకు 19 మైళ్లు ఉత్తరంగాను వున్నది. తూర్పు ప్రుషియా సరిహద్దులలో జర్మనులునిర్మించియున్న రక్షణలు ధ్వంస మొనర్పబడుచున్నవని నేటిదినం వార్తలు తెలుపుచున్నవి ఈ ప్రాంతాల వర్షములు అధికముగ కురియుచున్నవి కాని అవి రష్యనుల పురోగమనానికి యెట్టి ఆటంకము కలుగజేయుటలేదు.

క్లుజ్ ఆక్రమణ

ట్రాన్సిల్వేనియా ప్రధానగరము బుడాపెస్టుకు 200 మైళ్ల దూరములో బుడాపెస్టుకుండి రుమేనియాసరిహద్దు రైలుమార్గముపైనున్న క్లుజ్ నగరాన్ని రష్యనులు స్వాధీనపరచుకొనిరని అంకారా రేడియో ద్వారా ఒకవార్త ప్రకటింపబడినది.

రుమేనియాలో పురోగమనం

రుమేనియా ఈశాన్యభాగంలో రష్యా సేనలు శత్రువుల ప్రతిఘటనను బిచ్చిన్న మొనర్చి వారు వైట్సిస్టేషనును స్వాధీనపర్చుకొనిరి. మధ్య రుమేనియాలో రుమేనియాసేనల సహాయంతో రష్యాసేనలు బ్రాసావుకు ఈశాన్యంగ 17 మైళ్ల దూరంలోవున్న స్వింటబుజార్జి అను రైల్వేస్టేషనును మరికొన్ని జనావాసములను స్వాధీనపరచుకొనినవి.

జెనరలు మాలినోవిస్కీకి సూర్యులు బిరుదు

లెంబర్గ యుక్రేన్ రంగంలో రష్యా సేనల ప్రధాన సేనాని జెనరలుమాలినోవిస్కీగారికి సోవియటు యూనియను మార్షలు బిరుదు మీర్చబడినట్లు ప్రకటింపబడినది.

పుదాంచౌంగ్‌కైషేక్

రియోడిజనీరో, సెప్టెంబరు 10: పుదాంచౌంగ్‌కైషేక్‌గారు నేటిదినం విమానంపై అమెరికా సంయుక్తరాష్ట్రములకు ప్రయాణమై వెళ్లిరి.

వాషింగ్టను, సెప్టెంబరు 10: అమెరికా అధ్యక్షులు రూజువెల్టుతో సంప్రదింపులు జరపడానికి బ్రిటిషుప్రధాని చర్చిల్ సతీసమేతంగా, సపరివారంగా క్విబెక్ వచ్చారు.

బ్రిటిషు సైనిక ప్రధానోద్యోగులూ, మేజర్ జనరల్ వేకాక్, జనరల్ సర్ హేస్టింగ్స్ ఇస్మే, వెదర్స్టన్ప్రభువు, రవాణాశాఖామంత్రులు, చర్చిల్‌మంత్రికి శాస్త్ర విషయాలలో సలహాదారుడైన లార్డ్ వెల్స్ ప్రభువు మున్నగువారు చర్చిల్‌తో వచ్చారు. చర్చిల్ డాక్టర్ లార్డు మొరాన్ కూడా వచ్చారు.

చర్చిల్ వెంటవచ్చిన సైనికప్రధానోద్యోగులలో ఫీల్డు మార్షల్ ఎలన్‌బ్రూక్, సర్ ఆంద్రూకన్నింగ్‌హామ్, సర్ ఛార్లెస్ పోర్టల్ గార్లున్నారు.

చర్చిల్ కనడాతూర్పుకోస్తాలో ఒక రేవు పట్నంలో దిగారు. వీరు క్విబెక్ చేరినట్లు అధికారికత్యా ఇంకా ప్రకటింపబడలేదు.

కనడా ప్రధానమంత్రి మెకన్జీకింగ్‌గారు ఈ రాత్రి ఆటావానుంచి క్విబెక్‌కు వచ్చారు. చర్చిల్-రూజువెల్టు ప్రభృతులకు అతిథిగా వుంటారు. సంప్రదింపులలో మెకన్జీగారు పాల్గొనడం గురించి అధికారికత్యా నెల్లడియైన వార్తలవల్ల, 1943 లో మాదిరే ఇప్పుడున్నూ, వీరు తరచు చర్చిల్, రూజ్‌వెల్టు ప్రభృతులతో సంప్రదిస్తూ వుంటారని తెలుస్తుంది.

ఇంకెవరూ రారు

చైనా, రష్యా ప్రతినిధు లెవరైనా ఈ సమావేశంలో పాల్గొంటారా అన్న ప్రశ్నకు కనడా యుద్ధవార్త ప్రచారక సంస్థ అధికారి డేడ్ డన్లప్ గారు "రష్యా ప్రతినిధి ఇందులో యెక్కడ ఎలా ఇముడుతారో తెలియకుండావుంది"ని చెప్పారు. చైనా ప్రతినిధులు పాల్గొంటారనుకోడానికి ఏమీ ఆధారాలు కల్పించడం లేదు. సైనికచర్యలపైనే యెక్కువ చర్చ జరిగినా, రాజకీయసమస్యలు సవివరంగా చర్చించబడతవని ఇచ్చటనమ్ముకుంటున్నారు.

అడ్మిరల్ సర్ పెర్సీనోబుల్, ఫీల్డుమార్షల్ సర్ జాన్ డిల్, లెఫ్టినెంట్ జనరల్ గార్డన్ మాక్‌లెడీ, ఎయిర్‌మార్షల్ సర్ విలియం, యల్ లెక్షలుకూడా వాషింగ్టన్‌నుంచి ఈ రాత్రి వచ్చిన బ్రిటిషు ప్రతినిధివర్గంలో వున్నారు.

జనరల్ స్టిల్‌వెల్

చుంగ్‌కింగ్, సెప్టెంబరు 10: జపాన్ పైదండయాత్ర ప్రారంభించుటకు క్విబెక్‌లో జరుగనున్న చర్చిల్ – రూజ్‌వెల్టు సంప్రదింపులలో పాల్గొనడానికి జనరల్ స్టిల్‌వెల్ బయల్దేరారు.

జర్మనీ పని తీరిచేతరువాత, జపాన్ ఎంతబలంగా వున్నా సరే, మిత్రసేనలు జపాన్ భరతం పడతాయని బయల్దేరబోతూ జనరల్ స్టిల్‌వెల్ చెప్పారు.

ఒక సంవత్సరం క్రితం అదూరూ ఊహించిందానికంటే ఎంతోత్వరగా దండయాత్ర ప్రారంభమై పృష్ఠపాందుకు దగి కూడా వీరన్నారు.

అమెరికాకా రెవరు?

ప్రసిడెంట్ రూజ్‌వెల్టుతో జనరల్ జార్జిమార్షల్, అడ్మిరల్ విలియం లీహీ, జనరల్ హెన్రీ హెచ్. ఆర్నాల్డ్, అడ్మిరల్ ఎర్నెస్టు కింగ్‌గార్లు క్విబెక్ సమావేశంలో పాల్గొంటారు.

సౌజన్యంకోసం కనడా సైనిక ప్రధానులు ఈ సమావేశానికి హాజరుకావచ్చునని కనడా ప్రభుత్వోద్యోగి ఒకరు చెప్పారు.

చర్చిల్-రూజ్‌వెల్టు సమావేశానికి అవసరమైన ఏర్పాట్లు అన్నీ జరిగాయి.

జపాన్‌ను పూర్తిగా అణచివేయడానికి బ్రిటన్ ఇదివరలో గావించిన వాగ్దానాలను నిలుపుకోవంలో బ్రిటన్ వెనుకటి అంతి

4 వ పేజీ చూడుడు

ద్వాదశ లవణ వైద్యము

12 మందులుతో అన్నిరోగములను కుటుంబస్థులకు వైద్యవిధానము. ఒక్క పెట్టెలో 12 మందులు మూ. 1/4/- 12 మందులు మూ. 3/- హోలోమోపతి మెడికల్ హాల్, పోటపాలు పోస్టు, పాడేరం (S O.) విశాఖపట్నం జిల్లా.

పోలోమార్కు డైమండ్ వజ్రము
చెన్నై
ఉన్నతమైన తయారీపు:
యునైటెడ్:
చెన్నై రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి.

కీ॥ శే॥ కాశీనాథుని
నాగేశ్వరరావుగారు
టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితంగా రచియించిన
శ్రీమద్భగవద్గీత
కద్దరువైనము వెల రూ. 2-0-0. ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-8-0
ఆంధ్ర గ్రంథమాల,
పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

కుష్ఠు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, కూ॥ గో॥ జిల్లా.

సాలసుగంధితైలం
సదాపేహాను, మేహపొడుపు, పుప్పులు, చర్మరోగములు, శీఘ్రవీర్యస్రవము మొదలగువానికి అరదింపబడిన వజ్రాయుధం. 20 మి॥ బుడ్డి రు. 1-12-0 విడి. రు. 9
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా
కుటరాను త్రాంచి:—7, నీడుమొదలిపిళ్ళ, జార్జిటౌన్, పెద్దటాకీస్ ఎదురుగ.

వేణి హైర్ టానిక్

సమస్త తలవ్యాధులను నివారించి పట్టుకుచ్చులాంటి జెంట్రుకలను పెంచుటకు వేణి తలనూనె నే వాడుడు.
దీని తయారీదారు:
మోహన్
కెమికల్ వర్క్సు
(రిజిష్టర్డు)
బెజవాడ.



గంటల పంచాంగం

తారణ సం॥ భాద్రపద బ॥ దశమి
1944 సం॥ సెప్టెం 12 మంగళవారం
సూర్యో॥ ప 10 33 పున రా 12 43 వర్జ్యం ప 12 16 మొ 1 56 కు.
బ ఏకాదశి సెప్టెంబరు 13 బుధవారం సూ॥ ఏ ప 11 1 పూర్వ రా 2 5 వర్జ్యం ప 9-40 మొ 11-22 కు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ భాద్రపద బ॥ దశమి
మంగళవారము

భాషకు కరువా?

విలియం ఫిలిప్సు భారత పరిస్థితిని గురించి అధ్యక్షుడు రూజ్వెల్టుకు వ్రాసిన లేఖ అమెరికాలో తీవ్ర వాదోపవాదాలకు కారణమైంది. బ్రిటిషు ప్రభుత్వం అవలంబిస్తూ వున్న వైఖరివల్ల భారతీయులీయుద్ధంలో మనఃస్ఫూర్తిగా పాల్గొనటం లేదని ఫిలిప్సుగారు ప్రకటించిన అభిప్రాయం అమెరికనులను ఆందోళన పరిచింది. బ్రిటనునుంచి విలియం ఫిలిప్సుగారి నిర్గమనాన్ని పురస్కరించుకొని అమెరికను పత్రికలూ, ప్రసిద్ధవ్యాసకర్తలూ కొందరు ప్రస్తుత భారతపరిస్థితులకై బ్రిటిషు ప్రభుత్వాన్ని దుయ్యబట్టుతున్నారు. అమెరికను ప్రజలలో చెలరేగిన ఈ అసంతృప్తిని చల్లార్చేటందుకు అమెరికాలోని బ్రిటిషు ప్రచురణ శాఖవారు నానాతంటాలు పడుతున్నారు. భారతీయుల మనస్థితిని విలియం ఫిలిప్సుగారీ క్రింది విధంగా వివరించారు: "మిత్రరాజ్యాలవారు ప్రకటించిన యుద్ధాదర్శాలు తమకు వర్తించవని గట్టిగా విశ్వసించటం చేత, తాము ఎందుకొరకు పోరాడవలెనని భారతీయులంటున్నారు. అట్లాంటికు ఛార్టరు సూత్రాలు ఇండియాకు వర్తించవని బ్రిటిషు ప్రధాని చర్చిల్ స్పష్టపరిచాడు. ఈ ఛార్టరు కేవలం శ్వేతజాతుల బాగుకొరకేనా అని భారతనాయకులు ఆశ్చర్యపడటంలో అసహజమేమీ లేదు.' ఇంచుమించు అత్యుక్తికి తావు లేకుండా భారత ప్రజల మనోభావాలను విలియం ఫిలిప్సుగారు వున్నవున్నట్టు అమెరికా అధ్యక్షుడికి నివేదించారు. ఫిలిప్సుగారికి పూర్వం ఇదే అభిప్రాయాన్ని భారతనాయకులు పలువురు ప్రకటించినప్పటికీ వాటిని ప్రభుత్వం సరకుగొనలేదు. రూజ్వెల్టు ప్రతినిధి యంతటి వారి ద్వారా ఇప్పుడీ విషయం బయటపడటంచేతనూ, బ్రిటిషు విధానం అమెరికా వాసుల తీవ్ర విమర్శలకు గురిచేయబడటంచేతనూ, అమెరికా ప్రజలకు నచ్చజెప్పేటందుకై బ్రిటిషు ప్రచురణశాఖవారు విశ్వప్రయత్నం చేస్తున్నారు.

అమెరికాలో బ్రిటిషు ప్రచురణశాఖవారి యాజమాన్యాన ప్రకటించబడే 'వారపు యుద్ధ సందేశాలు' అను పత్రికలో అన్యాపదేశంగా విలియం ఫిలిప్సుగారు వెల్లడించిన అభిప్రాయాలకు ఈ క్రింది సమాధానం వ్రాయబడ్డది:

'అట్లాంటికు ఛార్టరుసూత్రాలు ఇండియాకు అన్వయించవని బ్రిటిషు ప్రధాని ఎన్నడూ అనలేదు. చర్చిల్‌గారు చేసిన ప్రకటనకు ఆ విధమైన అర్థం తియ్యరాదు.' బ్రిటిషు ప్రచురణ శాఖవారి వ్యాఖ్యానపై ఖరిని మెచ్చుకోవచ్చునే గాని, అమెరికనులు ఈ వింత సమాధానంతో తృప్తిచెందేటంతటి అమాయకప్రజలుగా భావించటానికి వీలు లేదు.

1941 సం॥ సెప్టెంబరు 9వ తేదిన బ్రిటిషు పార్లమెంటులో ప్రసంగిస్తూ అట్లాంటికు ఛార్టరును గురించి అతిరాలా చర్చిల్ ప్రధాని అన్నమాటలివి:

"ప్రస్తుతం నాకేల ఏలుబడికి లోబడివున్న ఐరోపా రాష్ట్రాలయొక్కా, ఐరోపాఖండం యొక్కా సార్వభౌమత్వమూ, స్వపరిపాలనమూ, జాతీయ జీవనాలను పునరుద్ధరించటమే అట్లాంటిక సమావేశంలో ప్రధానంగా మూడు నస్సుల నాకట్టిన విషయం....బ్రిటిషు చక్రవర్తిత్వానికి లోబడి వుండే దేశాలయొక్కా, ప్రజలయొక్కా స్వపరిపాలన సంస్థల ప్రపరిణామానికన్నీ, పై సమస్యలున్నూ సంబంధం లేదు. బ్రిటిషు సామ్రాజ్యంలోని ఆయా దేశాలకు సంబంధించిన ప్రత్యేక పరిస్థితులను బట్టి ఆయాప్రజలకు స్పష్టమైన, సమగ్రమైన, అసందిగ్ధమైన ప్రకటన లిచివరలో చేసివున్నాము."

ఇక, ప్రత్యేకించి భారతదేశాన్ని గూర్చి చెప్పుతూ, బ్రిటిషు ప్రధానామాత్యులాడిన మాటలివి:

"బ్రిటిషు కామన్వెల్తులో మీరే సరిసమానమైన భాగస్వామ్యం పొంద గలుగునట్లు ఇండియాను రూపుదిద్దుటకై 1940 ఆగస్టు నెలలో మేము ప్రకటన చేసినాము. అయితే బహుకాలంనుంచి మాకూ భారతదేశానికీవుండే సంబంధాన్నిబట్టి, ఇండియాలోని అనేకమైన తాతులకు, వర్గాలకు మేము నిర్వర్తించవలసిన బాధ్యతల రీతి భంగం రాయంటా మేము మా వాగ్దానం చెల్లిస్తాము."

ఈ ద్రావిడ ప్రాణాయామం యొక్క సారాంశం అట్లాంటికు ఛార్టరు ఇండియాకు వర్తించదని కాకపోతే, మరొక అర్థానికి అవకాశమిస్తుందా? సర్ తేజ్ బహదూర్ సప్రూ మొదలుకొని భారత నాయకులు యావన్మందీ ఇదే విధంగా అర్థం చేసుకున్నారు. మాటలకంటె మౌనమే ఉత్తమమని గాంధిమహాత్ముడు వ్యాఖ్యానించటానికి నిరాకరించాడు. భారత కార్యదర్శి ఎమెరీగారు చర్చిలును సమర్థిస్తూ చర్విత చర్వణం చేశారు. అంతేకాని చతుర్విధ స్వాతంత్ర్యాలను ప్రతిపాదించే అట్లాంటికు ఛార్టరు ఇండియాను నిజంగా వర్తించవలెనంటే, అసందిగ్ధంగా ఆ విధమైన ప్రకటన చేయటానికి చర్చిల్‌గారికి భాధ కరువైపోయిందా? సర్దార్ జె. జె. సింగుగారు ప్రకటించినట్టు, బ్రిటిషు పరిపాలనావిధానం అట్లాంటికు ప్రణాళికకు అనుగుణ్యమని గానీ, అంతకంటె అభివృద్ధికర మని గాని వాదించటం సత్యాన్ని తలకిందు చేసి ప్రపంచాన్ని మభ్యపెట్టడం తప్ప మరొకటి కాదు. అట్లాంటికు సూత్రాలు యావత్ప్రపంచానికీ అనువర్తించువని వని రూజ్వెల్టు గారు పలుమార్లు ప్రకటించారు. కాని, చర్చిల్ మాత్రం ఇందుకియ్యకోనలేదు. 'బ్రిటిషు సామ్రాజ్య విచ్ఛిత్తికై నేను ప్రధానామాత్యపదవి నధిష్ఠించ లేదని' బ్రిటిషు ప్రధానిచేసిన ప్రకటనతో అదివరకు చర్చిల్‌గారి విషయమై ఎవరికే సంశయాలుండి నప్పటికీ, అవి అన్నీ పటాపంచలు కాగలవు. బ్రిటిషు ప్రధాని బహిరంగ ప్రకటనలొక్క-టేగాక చర్చిల్‌గారితో ముఖాముఖి మాటాడి, వారి అంతరంగమేమో గ్రహించగలిగిన విలియం ఫిలిప్సుగారి కంటె ఈవిషయమై సాధికారంగా చెప్పజాలిన వారెవ్వరు?

వైతాళికుల వాయిదా

ఈనెల 8వ తేదీ శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు గవర్నర్ సలహాదారులు స్ట్రీట్ గారిని సందర్శించినప్పుడు రైతులు మ భా న్యాన్ని బియ్యం ఆడించి ఇవ్వడానికి నెనక ఉన్న లోకర్యాన్ని రద్దుచేయుట అన్యాయమని, బియ్యంపై విక్రయించుటకల్లరైతులకు జస్టిస్ పార్టీ 0-14-0 వరకూ లాభం వస్తుందని నివేదించగా అందుకు సంబంధించిన లెక్కల వివరం పంపవలసిందిగా కోరినారు. శ్రీరామచంద్రారెడ్డిగారే స్ట్రీట్‌గారికి లెక్కల వివరములు పంపబడినవి.

గాంధి - జిన్నా సమావేశం

చర్చకు వచ్చే విషయాలేమిటి?

(ఒక ప్రముఖ విలేఖరి)

ఇప్పుడు గాంధీగారు జీర్ణజ్వరంలో మున్నుగైపోయివున్నారని ఒక బొంబాయి పత్రిక వ్రాసింది. జీర్ణజ్వరంలో కాకపోతే ఇన్నాళ్లూ మట్టులు ఆమడ దూరమైనంతగా మన్నుగైవుండినాడు? ఆయన నిజంగా, తన ఘోరతపస్సులో తాను భగవంతుని చేరాడుకోసం, భగవంతుని సహాయంకోసం, భగవంతుని మార్గదర్శిత్వంకోసం అహోరాత్రులూ తపిస్తూ, అన్వేషిస్తున్నాడు

బుద్ధిమంతులైనవారు ఈ సంభాషణలనుగురించి అనవసరమైన ఊహాగానాలకు దిగకు. సంభాషణలు బహుశా భగ్నం కాకపోవచ్చునని కొందరన్నారు; ఏకీభవించకుండా వుండే పరిష్కారం జరిగినా జరగవచ్చునన్నారు; లేక ఈ సమావేశం ఇంతతో ఆగక కొన్నివాయిదాలు పడినా పడవచ్చునని అన్నారు. ఇటువంటిమాట లేమీ చెప్పరుకావు; తేనిపోని మాటలదగ్గవీ కావు. బొంబాయిలో కనిపిస్తున్న ఆశావహవాతావరణాన్నికిన్ని, ఇతరత్రా కనిపిస్తున్న వైరాగ్యానికిన్ని ఈమాటలు మధ్యస్థమైన మార్గాన్ని సూచిస్తున్నాయి. అసలు ఉన్నదేమిటంటే? ఈ సంభాషణలు ఒకవేళ భగ్నమైపోతాయా, పరిస్థితులు ఇదివరకుకంటె ఎక్కువ విషమించి పోయేదేమీ లేదు. కాని దేవుడు మేలుచేసి సంభాషణలు జయప్రదమవుతాయా, చర్చిలు ప్రతికూల ఉద్యమాన్ని లేవదీసి నిర్వహించడానికి మనకి కష్టాలు నిష్కృష్టంగా ప్రారంభమవుతాయి.

"సమ్మెకాలంలో రేగిన ఫిలిప్సు తుపానునుగురించి మహాత్ముడు ఏమనుకుంటున్నాడు? దానినిగురించి ఆయన అభిప్రాయమేమిటి?" అని చాలామంది అడుగుతున్నారు. ఇక్కడి గుడిసెకొంపల్లో, అన్నిటా కాకపోతేమాకై-ఒక్క కొంపలోనన్నా, కప్పులకు పేర్చి ఉన్న పెట్టెల్లో కనీసం ఒక్కటంటే ఒక్క పెంకునన్నా ఆకుపాను లేవగొట్టిందా అని కండ్లకు ఎంత కాటుకపెట్టుకొని చూచినా నామట్టుకు నేను కనిపెట్టలేకపోతున్నాను. అయితే ఇందుమూలగా ఒక్క సుగుణమాత్రం కనిపిస్తున్నది. అమెరికా గాంధీగారి పొత్తు ఉద్యమంపైపు దృష్టి మళ్లించి ఇటువంకకి ఆదరదృక్కులు మరపనద్యమించిందని ఇందువల్ల గట్టిగా తెలుస్తున్నది. కాబట్టి ఇక్కడగాక మనం విజయం పొందగలిగితే ఇండియాసమస్యపట్ల అమెరికావారికి గల అభిప్రాయాలు మరింత హెచ్చుకావచ్చు.

గాంధీగారి ఈబొంబాయి రాక రాజకీయ కారణాలతో ఎక్కువ సంబంధించినదే అయినా, దీనిని ఒక రాజకీయయాత్త అనడంకన్న ఒక సౌహార్ద స్థాపనయాత్ర అనడమే చాలా యుక్తంగా వుంటుంది. వీరి సంభాషణల్లో ఇదమిత్థంగా నిర్మాణప్రమైన రాజకీయాలు శాలకన్న సర్వసాధారణమైన స్థూలఫలితాలకంటేనే యావద్విషయాలూ సామాన్యదృష్టిలో చర్చకు వస్తాయి. మ్యాపులు తిరగవేయవలసిన అవసరముండదు. స్తనశల్యపరీక్షచేసి ఇదమిత్థంగా అప్రతిపాదనలను పరిశీలించవలసిన అవసరము అంతకంటే వుండదు. పాకిస్థాన్ ప్రదానమూ జరగదు; స్వీకారమూ జరగదు అ. భా. కాం. కమిటీ, వర్కింగుకమిటీలు సమక్షంలో లేకపోబట్టి వారి పరోక్షంలో కేవలము తన సొంత హోదాతో నే ఈసంభాషణలకు తాను దిగినట్లు గాంధీజీ స్పష్టంగా చెప్పనేచెప్పినాడు. రాజాజీ ప్రణాళికపై అనుదిన ప్రవర్ధమాన మవుతున్న ప్రతిఘటన తొందర నడకలు వేయవద్దనీ, నెమ్మదినెమ్మదిగా నడవమనీ స్పష్టంగా బోధిస్తున్నది. సంభాషణలు ముగియగానే వీలయినంత త్వరగానే గాంధీజీ వార్ధాకు తిరిగి చేరుకొంటారు. ప్రతిఘటన లేకుండా చేసుకోవడానికై రాజాజీ ప్రణాళికలో అవసరసంస్కారాలు చేయుటకున్న, సమిలాను అసందర్భంలో వచ్చే వివిధ ప్రశ్నలనూ, విమర్శలనూ, సమస్యలనూ చప్పించుటకున్న ఏదో ఒక విధమయిన రాజకీయ మహాసభలు లేదనంతర మెలాగయినా జరిగితీరవలె నని మనమాశించవలసి వున్నది. నాబాలు చేసినంత మాత్రానికే ఎవరూ అయనపట్ల ఆగ్రహించగూడదని పాకిస్థాన్ ప్రతిపాదకులు గ్రహించాలి. అలా ఎవరూ ఆగ్రహించరని కూడా వారు నమ్మాలి. నిష్కల్మషమైన వాదాలు చేసి, వాదసామంజస్యం ప్రదర్శించినంతమాత్రం చేతనే ఎవరూ, ఎక్కడా రాజకీయ పోరాటాల్లో విజయం సంపాదించలేదు కూడా వారు జ్ఞప్తి పెట్టుకోవాలి.

జిన్నాగారు తమమాట తాము పట్టుగా నిలుపుకొన్నారు. సంభాషణలసమయంలో పద్ధతులూ అవలంబించి కొనసాగిస్తారు. అయితే, అధ్యక్షుడు మతోన్మాదులు కోరుకున్నట్లుగా స్వాతంత్ర్య సంపాదనకు ముందట, అనువాల పాకిస్థానని నిర్మాణ ఆనేదానికి అయన ఒప్పుకోవటాడా, లేక సిద్ధాంతరీత్యా ఈ పాకిస్థాన్ సూచనకు ముందు ఒప్పుకొని తీరమనీ, స్వాతంత్ర్య సంపాదనతో దీనికి లంకె పెట్టనవద్దనీ పట్టుపట్టికోరతాడా అనేది ఇప్పుడు ముఖ్యప్రశ్న. తాత్కాలిక ప్రభుత్వ విషయమై ఆయనకు గల వైఖరినిగురించి వస్తున్న వార్తలు ఎంతమాత్రమూ ఉత్సాహకరంగా లేవు ప్రజాభిప్రాయానికి వోటుకు పెట్టకుండా పాకిస్థాన్ నిర్మాణానికి దేశంఒప్పుకొనే ధోరణిలో లేదు. ఈలోపున ముస్లిం సంఘంలోనే ముస్లింలీగుకు వ్యతిరేకంగా విజృంభిస్తున్న బలాన్ని ఎవరూ తగ్గించి తోసిరాజు చేయలేరు. పంజాబులో ఈ మధ్యనే లీగుకు ప్రాప్తమయిన బాధాకర అవధిపరాభవాన్ని తర్వాత, సంయుక్త రాష్ట్రాల్లో విద్యావంతులయిన ముస్లిములు చూపుతున్న వైఖరిని గురించిన వార్తలు విన్నతర్వాత జిన్నాగారుగూడా ఆ బలాన్ని తోసిరాజు చేయలేరు. సాంఘికపరిష్కారం త్వరలోనే జరిగితీరవలెనని ఆ ప్రాంతాల ముస్లిములు గాఢంగా వాంఛిస్తున్నారు. ఇప్పుడు గాంధీగారు చేసిన ప్రతిపాదనలకు యించుమించు సమానమైన ప్రతిపాదనలే జినుక 1942 లో చేసినప్పుడు వాటికి జిన్నాగారు గట్టిగా ఒప్పుకొన్నారని రాజా మహేశ్వరదయాళుగారు చేసిన ప్రకటనను జిన్నాగారు ఇప్పుడు ఖండించడం చూచి ఆముస్లిం విద్యావంతుల నాయకులు బహుశా లోలోపలనే బాగా నవ్వుకొంటూవుంటారు. కొన్ని రోజుల క్రిందట అలహాబాదులో జరిగిన మహాసభ జరిగినప్పుడూ, రౌండుటేబిలు కాన్ఫరెన్సు సమయంలోనూ చేసినట్లే యిప్పుడు ఈ రాజకీయ పందెంలోనూ డా॥ బ్రిటిషు వారు గెలుస్తుందీ, ఏ దశలో, యెలాగ తమ పుల్లచేతులు పెట్టి అడ్డు తిరుగులేకుండా మనము నిశ్చయంగా చెప్పలేము.

ఈ గాంధీ-జిన్నా సంభాషణల సందర్భంలో తాను పంపిన అమూల్యమైన నివేదికను ఆ ఉభయులలోనూ తీవ్రంగా అలోచిస్తారనే గనుక సర్ చింతామణిలాల్ సెతల్వాడగారు భావించే టట్టయితే తాను పొరపడ్డట్టు త్వరలోనే ఆయన తెలుసుకొంటాడు. జిన్నాగారూ దాని కేమి చేసినన్నూ చేయరు; గాంధీగారూ దానిని పృష్ఠీకరించరు. ఇదంతా, సర్వస్వ, స్వాధీనయత్నాన్ని కుంగ్రాగుగా ఆనివేదికలో సూతకంపెట్టి నిలకడపట్టున్న, యం. ఆర్. జయకరుగారు తీసికొన్నదు సమయం కొదనీ, సంధానము ఫలితం లేదేవరకూ ఆగమనీ చెప్పినట్టున్న నాకు తెలిసింది.

బొంబాయిలో గాంధిజీ సాయంకాల ప్రార్థనలు

అనేకవేలమంది ప్రార్థిస్తున్నారు

బొంబాయి, సెప్టెంబరు 10: నేడు గాంధి మహాత్ముని సాయంతనప్రార్థనలలో పాల్గొనటకుగాను బిర్లా భవనమునకు రెండు ఫర్లాంగుల దూరమునున్న ఖాళీ స్థలములో అనేకవేల ప్రజలు సమావేశమై, ప్రజలను మైదానములోనికి జరగనిచ్చుటకు పోలీసు బందోబస్తు నడలింపబడెను.

ప్రార్థనలైనతరువాత గాంధిమహాత్ముడు పాదచారియై బిర్లా భవనమునకు మరల దలచెను. కాని మహాత్ముని రక్షణకై ఆయన చుట్టు నిలిచియున్నవారిని జనసమూహము త్రోసికొని ఆయనకై పుకు వెళ్లెను. దాదాపు 15 నిమిషములవరకు త్రొక్కిడిగానుండెను. తర్వాత కొంతకాలమునకు జనసమూహములను శాంతియుతముగా పంపివేయగలిగిరి. పోలీసులును, కాంగ్రెసు వాలంటీర్లును మరల మహాత్ముని చుట్టు నిలిచి, ఆయనను క్లుప్తభవనమునకు చేర్చిరి.

ప్రముఖులకు దర్శనము

నేడు చాలమంది మహాత్ముని దర్శనము గావించిరి. నేటి సాయంకాలము రగంనుండి మహాత్ముడు మౌనవ్రత మవలంబించియున్నాడు. మహాత్ముని సాయంతన ప్రార్థనలకు వేలాది ప్రజలు పాల్గొనిరి.

నేడు మహాత్ముని దర్శనముచేసిన వారిలో ఈ క్రింది ప్రముఖులు కలరు: సర్ పురుషోత్తమదాసు, తాకూరుదాసు, శ్రీ కే. శ్రీనివాసన్ (హిందూ సంపాదకులు) శ్రీ కుసారకాంతి ఘోషు (అమృతబజారు పత్రికా సంపాదకులు) బొంబాయి మాజీ ప్రధాని శ్రీ బి. జి. ఖేరు, శ్రీ కె. ఎమ్ మున్షీ, శ్రీమతి సరోజినీనాయుడు, శ్రీ ఏ. వి. థక్కరు, శ్రీ మంగళదాస్ పక్కాసాగారలు.

వెంకటగిరి రాజుగారితంతి

మద్రాసు, సెప్టెంబరు 9: తమ సంభాషణలు జయప్రదముగా జరుగుగాక యని కోరుచు శ్రీ వెంకటగిరిరాజుగారు గాంధి మహాత్ముని కిన్నాగారికిన్ని తంతివార్తా నంపియున్నారు. (ఆ. ప్రె)

లక్జెంబర్గ్‌లో మిత్ర ప్రవేశం

మాజినోదుర్గపతనం

లండన్, సెప్టెంబరు 10: నాన్సీసమీపంలో మాజినోరేఖకు సంబంధించిన ప్రధాన దుర్గాన్ని జనరల్ పాటన్ సేనలు పట్టుకున్నారని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఈ దుర్గం చేరి మిత్రసేనలు మాజినోరేఖలు కలిసే ముట్టడి సాగించి విజయాన్ని సాధించినవి. దీని పతనంవల్ల నాన్సీనగరాన్ని మిత్రసేనలు ఉపయోగించుకోవచ్చు. ఈదుర్గంలో ఇంటింటికీ యుద్ధం జరిగినది. ఇక్కడినుంచి చూస్తే నాన్సీ స్పష్టంగా కనిపిస్తుంటుంది. జర్మనులు కొత్త స్థానాలకు తిరోగమించారు

లక్జెంబర్గ్‌లో

అమెరికన్ సేనలు లక్జెంబర్గు పరిహద్దును దాటినవని సుప్రీమ్ కార్యాలయ ప్రకటన.

సెయింట్ హ్యూబర్ట్, మ్యూస్ కు పూర్వంగా లక్జెంబర్గ్‌లో వున్నది.

సీడాన్‌కు ఈశాన్యంగా 25 మైళ్లలో వున్న న్యూఫచాటోలో మిత్రసేనలు ప్రవేశించినవి, అర్డీనది ప్రాంతంలో కూడా పోరాడుతున్నవి.

పూలగుత్తులలో చేతిబాంబులు

దాస్యవిముక్తి చేకూరుతున్న కొన్ని పట్టణాలలో జర్మనులు పూలగుత్తులలో చేతిబాంబులు కట్టి మిత్రసేనలపై విసరుతున్నారు జాగ్రతగా వుండండి సుమా అని బెల్జియంలోని బ్రిటిషు కెనడియన్ సేనలకు హెచ్చరిక చేయబడుతున్నది

జర్మన్ సరిహద్దు యుద్ధం

1 వ పేజీ తరువాయి

జీబ్రుగీలో ప్రవేశం

కెనడియన్ ప్రథమసైన్యం ఆస్టెండ్ నుంచి కోస్తాలో తూర్పుదిశగా విజృంభించి జీబ్రుగీపట్టణంలో ప్రవేశించింది. ఇక్కడ శత్రుసేనలు ఏ మాత్రం ప్రతిఘటనమా సాగించలేదు. గతయుద్ధంలో జర్మనీ సబ్మెరైనుల స్థానం.

మరికొన్ని మిత్రసేనలు కలె-గ్రీవ్ లైన్స్ రస్తానను నరికివేసినవి. బ్రూజెస్ దక్షిణంగా కెనడియన్ కవచదళాలు సెంటర్ కాల్వపై బ్రిడ్జిహెడ్‌ను నిర్మింపజేసుకున్నవి.

ప్రముఖ జర్మను పట్టణమైన ఆథెన్‌కు 8 మైళ్ల దూరంలోకి అమెరికను సేనలు చేరినవి.

మెల్జ్‌నది ముఖద్వార సమీపంగా ఉత్తరదిశకు పయాణం కొనసాగించడానికి ప్రయత్నిస్తున్న జర్మను సైనికులను విపరీతంగా సంహరించడమైనదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి ప్రకటన.

ఆల్బర్టుకాల్వ బ్రిడ్జిహెడ్‌నుంచి జనరల్ డెంప్సీసేనలు హెచ్‌బెల్‌కు ఉత్తరదిశగా రెండుమైళ్లు పురోగమించి అరణ్యప్రాంతాన్ని చేసినవి. వాయవ్యభాగంలోని మిత్ర కవచదళాలు మెల్జ్‌నదిపై వున్న సెయింట్ మేరీని చేరినవి. అంట్వెర్ప్ చుట్టూ జర్మనులకు బలీయమైన రక్షణ స్థానాలు వున్నవని బ్రూజెస్ పట్టణాన్ని ఇప్పటికీ జర్మనులు పట్టువిడవక కాపాడుకుంటున్నారు.

జర్మన్ సేనాని మరణం

లీజ్-ఉత్తరంగా జరిగిన యుద్ధంలో జర్మన్ సేనాని మేజర్ జనరల్ హెన్రిక్ మరణించాడని డెంప్సీ కార్యాలయ ప్రకటన.

లీజ్ ప్రాంతంలో మిత్రసేనలు నెమలి సింహంమాదిరి విస్తరించి ఫ్లోరిన్ అనే పట్టణాన్ని పట్టుకున్నవి. సెయింటు ట్రూండులు ఆగ్నేయంగావున్న హెన్స్‌పట్టణంకూడా వశపడింది.

బ్రూజెస్, ఘెంటుకాల్వకు ఉత్తరంగావున్న ప్రాంతాన్ని రక్షించుకోవానికి జర్మనులు విశ్వప్రయత్నం చేస్తున్నారు.

స్రాస్బర్గులో, జెర్మనీలో, లక్జెంబర్గులో మిత్రసేనలు నింపాదిగానే ఐనప్పటికీ పురోగమనం సాగిస్తున్నవని సోమవారం (11 వ తేదీ) ఉదయం వెలువడిన మిత్ర కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది. ఎంతవరకు కీలైతే అంతవరకు జర్మనులు అడవుల బారులు యుద్ధరంగంలో ప్రయోగిస్తున్నారు. బ్రూజెస్ కాల్వగంటి జర్మనులు లియోపోల్డ్ కాల్వవద్దకు తిరోగమిస్తున్నట్లు కనిపిస్తున్నది.

జనరల్ పాటన్ అధ్వర్యంకింద పోరాడుతున్న అమెరికన్ ప్రథమసైన్యం సెయ్యిన్ పట్టణాన్ని పట్టుకున్నది. ఇది జర్మన్ పరిహద్దుకు 12 మైళ్లలో లీజ్-ఆథెన్ దస్తాపై వున్నది. ఫ్లోరెంసువలు పట్టణం వరకు దక్షిణ సరిహద్దు సమీపంలో తీవ్ర యుద్ధం జరగడమున్నది.

పశ్చిమాన 10 మైళ్లు

ఆల్బర్టు కాల్వ ప్రాంతంలో జర్మన్ యుద్ధకాండ ఉధృతమవుతూ ఎదురు ప్రతిఘటిస్తున్న మిత్రసేనలు కాల్వకు ఉత్తరంగా 10 మైళ్లలోవున్న మాసెలనుచేరినవి. బోర్డు లియు పట్టణం కోసం భీకరయుద్ధం సాగుతున్నది. ఆల్బర్టు కాల్వ తూర్పు భాగమంతా మిత్రసేనలు చేరినవి.

బొంబాయి సంభాషణలు

బ్రిటిషు పత్రికల వైఖరి

లండన్, సెప్టెంబరు 11: బొంబాయిలో జరుగుతున్న గాంధి జిన్నా సంభాషణలకు బ్రిటిషుపత్రికలు పట్టి ప్రాముఖ్యం ఇస్తున్నట్టు కనిపిస్తున్నవి. ఇంగ్లండులో ప్రచురితమవుతున్న పత్రికలలో నాలుగు పత్రికలు (అబ్జర్వర్, సండేటైమ్స్, సండేక్రానికలు, రేనాల్డ్సు న్యూస్) మాత్రము చారిత్రాత్మకమగు ఆ సమావేశపు గూర్చి దాదాపు 80 మాటలు గల సంగ్రహవార్తను ప్రకటించినవి. ఈ విషయమై ఏ పత్రిక కూడ సంపాదకీయవ్యాఖ్య ప్రకటించలేదు.

లండనులోని రాజకీయ వర్గములు ఈ సంభాషణల విషయమై మెట్టి అభిప్రాయములు తెలుపుటలేదు. సంభాషణలు కొంతకాలం సాగినపిమ్మట గాని దేట్టి అభిప్రాయం తెలుపుటకు వీలుండదని వీరి అభిప్రాయం. పార్లమెంటు సభ్యులలో అధిక సంఖ్యాకులు లండనులో లేరు.

భారతమిత్రుల వైఖరి

రెండేండ్లు సోవియట్సను హక్కులకొరకు లెనిన్గ్రాడు ముట్టడి సాగించిన భారతమిత్రులు ఈ సంభాషణలకు సంబంధించిన పూర్తి వార్తలకు ఎదురుచూచుచున్నారు. కాని బొంబాయిలో గాంధిగారు జిన్నాను తన వైపుకు తిప్పుకొనినను భారత సమస్య పరిష్కారమైనట్లు తలపలేదనియు, ఇంకను బలవంతులు రెండు అల్పసంఖ్యాక వర్గములు (సిక్కులు, దళితజాతులు) యున్నవనియు, ఆవర్గములకు పాకిస్థాను నుండి ప్రభుత్వమువారు ప్రోత్సాహమొసగుచుండురనియు వీరు భయపడుచున్నారు. యుద్ధము సంరుపాల్గొనవున్న సైనికులను ఒక ప్రత్యేక వర్గంగ ఏర్పరచి కాంగ్రెసు మస్లింలీగులు సమష్టిగ కోరు కోరికలను వీరి సహాయంతో ప్రతిఘటింప ప్రయత్నములు జరుగుచున్నవి. ఈవిధంగ గాంధి జిన్నాలకు ఏకాభిప్రాయం కుదిరినను పైన పేర్కొనబడిన మూడువర్గాలు భారత స్వాతంత్ర్యమునకు అడ్డుగోడలునని తోచుచున్నది. (ఒక ప్రత్యేక విలేఖరి.)

గాంధిజీ సందేశం?

1 వ పేజీ తరువాయి

బిర్లాభవనంలో ఏర్పాట్లు చెయ్యవద్దని మహాత్ముడు సూచించినాడు. జిన్నాగారితో నేడు జరుగగల సంభాషణలకు అంతరాయం రాకుండా వుండటం గాంధిజీ ముఖ్యోద్దేశం. ఐనా, నేటి సంభాషణలు రెండు గంటలకంటె ఎక్కువసేపు జరగకపోనీ, రేపటివరకు ఎడతెగకుండా సంభాషిస్తారనీ తెలుస్తున్నది.

మామూలు పద్ధతినే గాంధిజీ నేడు మౌనవ్రతం అవలంబిస్తున్నారు సాయంత్రం 5 గంటలతో మౌనం పూర్తి అవుతుంది అటుతరువాత అర్ధగంటకు జిన్నాగారితో సంభాషణ ప్రారంభిస్తారు.

బెంగాలువారు భయపడనవసరములేదు

బొంబాయి, సెప్టెంబరు 10: అమృతబజారు పత్రికాసంపాదకులకు శ్రీతుషార కాంతిఘోషుగారు నేడు మహాత్మునితో ప్రత్యేకంగా సంభాషించిరి. బెంగాలుకు విలక్షణమైన చిక్కులను ఘోషుగారు వివరముగా మహాత్ముని కెరింగించిరి. ఈ సమయమున ఈ చిక్కుల నన్నిటిని సరిగా గ్రహింపనియెడల బెంగాలు క్షేమమునకు భంగము కలుగవచ్చునని వంగదేశీయులు పొందుచున్న భయమును ఆయన జ్ఞప్తి చేశెను.

మహాత్ముని వాగ్దానము

బెంగాలువారి సంగతి సంబంధములు తనకు బాగుగా తెలియునని, బెంగాలు క్షేమమునకు భంగము కలుగజేయబడునని భీతిపొంద నవసరములేదనియు మహాత్ముడు వాగ్దానము చేసినట్లు తెలియుచున్నది. బెంగాలు విషయమై తన అభిప్రాయములు యితరులకు ప్రజలకు తెలిసియుండెననియు, నీతిగనులన్నియు త్వరలో విస్పష్టమగునని యు మహాత్ము

తక్కువ ప్రీమియములకు అధిక లాభములు

ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్

హెడ్ ఆఫీసు. మచిలీపట్టణము—దారిన చేయుసంయి అంటిటను ఆఫీసులు రిలవు

అతి తక్కువ వ్యయములు రిలిగి (12% మాత్రమే) అతి సమర్థతగల నిర్వాహణానుభవమున్న లీమిటెడ్ కంపెనీ

అమలులోనున్న వ్యాపారము రు. 2,50,00,000
ఆస్తులు రు. 55,00,000

విద్య, వివాహము మొదలగు మా క్రొత్త పథకములను గురించి వివరములు లభించును. ఉపాధ్యాయులకు, ఇన్‌స్పెక్టర్లకు ఉద్యోగ లాభకరములు గలవు. వివరములకు అడుగండి.

బ్రాంచి మేనేజరు, ఆంధ్ర యిన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్., తంబుచెట్టి వీధి, మదరాసు.

కొనబోయే ముందు 5 విషయాల్ని ఆలోచించండి



ఈనాడు 6,000-పు పైగా టి. వి. ఎస్. ప్రొడ్యూసర్ గాస్ ప్లాంటులు అమలులో వున్నాయి. టి. వి. ఎస్. గాస్ ప్లాంటు ఇంత ప్రచారంలో వుండడానికీ, కారుల యొక్క, ట్రక్కుల యొక్క యజమానులు దీనినే కావాలనడానికీ ఈ డిజైను, దీని పనితనము కారణాలు. కాబట్టి, ప్రొడ్యూసర్ గాస్ ప్లాంటులు మీకు కావలసినప్పుడు టి. వి. ఎస్. మోడల్సును గురించి తెలుసుకోవడం మీకు లాభదాయకం.

టి. వి. ఎస్. విలక్షణాలు

★ శ్రద్ధతోడుగా చెయ్యబడిన భాగాలు
★ స్పెషల్ టి. వి. ఎస్. గాస్ మిక్సింగ్ వాల్వ్
★ పనిచెయ్యడంలో అతితక్కువ భర్చు
★ ఎక్స్ట్రా లార్జ్ హోపర్
★ స్పెషల్ క్వాలిటీగల దళసరియైన ఫైర్ బ్రిక్ లైనర్, డ్యూరబుల్ అన్ని లేపను గల జనరేటరు.

ఇండియా అంతటా సేల్స్ T·V·S అండ్ సర్వీస్ ఏజంట్లు

టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ లిమిటెడ్
మధుర అండ్ మద్రాస్

సేల్సుడిపో : 158 బి. బ్రాడ్వే. జి. టి. మదరాసు.

ఆర్థికాభ్యుదయం స్వరాజ్యానికి ప్రత్యామ్నాయంకాదు

శ్రీ నారాయణదాస్ గిరిధరదాస్ హెచ్చరిక

చెన్నపురి, సెప్టెంబరు 10: "మన నాయకుల సమాధాన ఫలితాలకు మరం ఆత్రంతో యరుగు చూస్తున్నాము. వీరి చర్చల ఫలితంగా హిందూ ముస్లింలకు సామరస్యం సంభవమగుగాక! భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందగాక! మనం మనసారా ఆశిస్తున్నాం" అని ఆంధ్రవాణిజ్య సంఘ విరమణాధ్యక్షులు శ్రీ నారాయణదాస్, గిరిధరదాస్ గారు నిన్న సాయంత్రం వై. ఎం. ఐ. ఎలో జరిగిన 11 వ సామాన్య సభ్య సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

ప్రభుత్వపు పెడచారి

శ్రీ గిరిధరదాసుగారు తమ ఉపన్యాసంలో ఇట్లు చెప్పిరి:

నిజంగా మనకు బ్రిటను స్వాతంత్ర్యం ఇవ్వదలచుకుంటే, గాంధీజీ నేతృత్వమున నామోదింపియుండవలసింది. బ్రిటిషు వారికి అల్లాంటి సంకల్పం ఏకోశానా వున్నట్టు కనిపించదు. రాజకీయాలను పనుకబెట్టి ఆర్థిక విషయాలను ముందుకు తెట్టుదామని యాస్తున్నారు. ఏ ప్రణాళికలు తెచ్చినా పాశ్చాత్య సామ్రాజ్య తత్వం పోతేనే గాని భారత దేశానికి సౌభాగ్యసంపదలనే మాట వుండ వని భారత వాణిజ్యప్రకటనలు గట్టిగా నమ్ముచున్నారు. ఇతర సమస్యలన్నీ దాని తరువాతనే. జాతీయప్రభుత్వం వస్తేనే గాని భారత ఆర్థికాభ్యుదయమనే ఆశ లేదని మా వృత్తాభిప్రాయం. భారత ప్రజా శ్రేయాన్ని పరిగణించి భారతజీవిత ప్రమాణాన్ని పైకి తేవడానికి వుద్దేశిస్తేనే గాని ఏ ఆర్థిక ప్రణాళికగూడా సార్థక్యం గాదనీ, భారత ప్రజానీకంలో శాంతి సంతృప్తి వుండవని విన్నవిస్తున్నాను. స్వరాజ్యానికి ప్రత్యామ్నాయంగా ఆర్థికాభ్యుదయాన్ని మే మంగీకరిస్తామని బ్రిటను అనుకున్నట్లయితే అంతకన్న విపరీతబుద్ధి వుండదనీ అది వినాశకారణమని గ్రహించాలి భారతదేశంలో జాతీయప్రభుత్వం నెలకొనగనే 15 సంవత్సరముల ప్రణాళికగాని, ఇతర ఇతర ప్రణాళికగాని అమలు చెయ్యదగినవని భారత పౌరశ్రామికులంతా ఏకాభిప్రాయులై యున్నారు.

జాతీయప్రభుత్వాన్ని నెలకొల్పితేనే గాని ఆహారకరువు పోదు కాంగ్రెసు కార్యసంఘ సభ్యులకు విమోచన నిస్తే గాని దేశసమస్యలు పరిష్కారంకావు

యుద్ధానంతర నిర్మాణ కార్యక్రమంలో రాయలసీమలోని ఖనిజసంపదను వృద్ధి చెయ్యాలి. ఆంధ్రదేశంలోనూ, దక్షిణ భారతదేశంలోనూ పరిశ్రమల ప్రారంభించి ఆంధ్రదేశంలో ఒక పరిశోధనాలయాన్ని నెలకొల్పాలి. ఆంధ్రదేశ వాణిజ్య పత్రిక సమస్యల్లో మన సంఘం చాలా శ్రద్ధ గనుపరచి ప్రశంసనీయమైన కృషి చెయ్యటం సంతోషకారణం. త్వరలోనే మన భవనయత్నం సఫలమై వచ్చేపాలున మనస్వప్నమంతలోనే మన వార్షికోత్సవాన్ని కొనసాగించ గలమని తలస్తాను. నేను అధ్యక్షపదవినుంచి విరమించినా, ఓపినంతవరకు మీరుకోరిన సహాయాన్ని చెయ్యి సర్వదా సంసిద్ధుడను.

సూర్యనారాయణ పర్గము

రాబోవు సంవత్సరానికు శ్రీ సి. శేషాచలం చెట్టిగారు అధ్యక్షులుగనూ, ఉపాధ్యక్షులుగ శ్రీయుతులు గుంటూరు నరసింహారావు, బెజవాడ రామచంద్రారెడ్డి, న్యాపతి రామరావుగారలు: మద్రాసు వాసులు కాని వారి స్థానాలకు శ్రీ తేటవర్తి వెంచు పున్నయ్య (రాజమహేంద్రవరం) శ్రీ పుప్పటూరు వెంకటపున్నారావు (గుంటూరు) శ్రీ డి. మునిత్నం నాయుడు (తిరుత్తణి) శ్రీ యు. కామరాజు (విజయనగరం) కె. ఎస్. సుబ్బయ్య (ప్రొద్దుటూరు) గారలు ఏకగ్రీవముగ ఎన్నుకోబడిరి. అనుబంధ సంస్థల తీరుపట్టునకు శ్రీ జలగం సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీ కె. ఎల్. నరసింహారావుగారలు ఎన్నుకోబడిరి. వీరుగాక మరి 15 మంది కార్యవర్గమున కెన్నుకోబడిరి.

వింత

శ్రీ నారాయణదాస్ గిరిధరదాస్ గారి గౌరవార్థం నిన్నసాయంత్రం వై. ఎం. ఐ. ఎ. లో సంఘసభ్యులు విందుచేశారు. శ్రీ ఎతిరాజులు చెట్టిగారు వీరమణాధ్యక్షత వహించగా గిరిధరదాస్ గారికి, మణాధ్యక్షులు శ్రీ వి. కేశవులం చెట్టిగారికి పుష్పమాలలు వేశారు. శ్రీ వి. రాజులు చెట్టి, శ్రీ అదిశేషు, శ్రీ కె. సుబ్బయ్యనాయుడు మున్నగువారలు దాస్ గారి గుణగణాలను, వారు సుమారు రూ. 1000 విలువ చేసే గ్రంథాలయాన్ని, ఆఫీసుకు పరికరాలను విరాళంగా ఇచ్చారనీ, శ్రీ వాడ్లమూడి కేశేశ్వరశాస్త్రులుగారితో బాటు ఆంధ్రవాణిజ్యసంఘాన్ని పెంచి పెద్దదేసి వృద్ధికి తెచ్చినవారనీ చెప్పారు. శ్రీ గిరిధరదాస్ గారు కృతజ్ఞత తెలుపుతూ ఆంధ్రవాణిజ్యసంఘాన్ని తాము మరచిపోలేమనీ, శ్రీ శేషాచలం చెట్టిగారి చేతుల్లో అది దినదిన ప్రవర్ధమానమై విరాజిల్లగలదనీ ఆశిస్తున్నామనిరి.

"మాకు న్యాయం జరగాలి"

ఎల్. ఐ. ఎం. విద్యార్థుల నిరసన

చెన్నపురి, సెప్టెంబరు 11: శ్రీ బి. ఎస్. మూర్తిగారి తిరుగుబాట్ల అధ్వయిజరుతో తెలపటానికీ, ప్రభుత్వ అలక్ష్యాన్ని ఖండిస్తూనూ ప్రజాసామాన్యమంతటి ఆర్థిస్తూనూ నిన్న సాయంత్రం త్యాగరాయ నగరం రంగస్వామయ్యంగారి హాలులో ఇండియన్ స్టూడెంటు కాంగ్రెసు ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో విద్యార్థులు తీర్మానించారు శ్రీ బి. ఎస్. మూర్తిగారు సభకు అధ్యక్షత వహించారు. డా॥ తిరుమూర్తి, డా॥ కస్తూరి నారాయణమూర్తి, డా॥ సీతాపతిగారలు సభకు వచ్చారు.

శ్రీ వి. రామయ్యగారు స్వాగత మిచ్చారు. శ్రీ కృష్ణస్వామి, శ్రీ తిరుమలరావు, శ్రీ శ్యామలరావు, లక్ష్మణరావు, నరసింహరావు, జ్యోతికర్, డా॥ సీతాపతి మున్నగువారలు విద్యార్థుల న్యాయమైన హక్కుల గూర్చి తీర్మానాల బలపరుస్తూ మాటలాడారు. డా॥ తిరుమూర్తిగారు విద్యార్థులు బడికి పోవాలని హితవిచ్చారు.

అధ్యక్షులు బి. ఎస్. మూర్తిగారు మాట్లాడుతూ విద్యార్థులు చాలా ప్రశాంతంగా వుండాలనీ, సభివారి కోర్కె మేరకు తాము అడ్వయిజరు ఆస్టిన్‌ను చూసివస్తామనీ, ప్రజా కష్టసుఖాలను తెలుసుకునే ప్రజాప్రభుత్వం అధికారంలో లేకపోవటమే ఇప్పటి ఇక్కట్లన్నిటికీ కారణమనీ చెప్పారు. పరాయి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అణచివెయ్యాలనీ వారి బడిని మూసివేసినా ఆశ్చర్యపడనీ అని వినాశకారణ మని గ్రహించాలి భారతదేశంలో జాతీయప్రభుత్వం నెలకొనగనే 15 సంవత్సరముల ప్రణాళికగాని, ఇతర ఇతర ప్రణాళికగాని అమలు చెయ్యదగినవని భారత పౌరశ్రామికులంతా ఏకాభిప్రాయులై యున్నారు.

జాతీయప్రభుత్వాన్ని నెలకొల్పితేనే గాని ఆహారకరువు పోదు కాంగ్రెసు కార్యసంఘ సభ్యులకు విమోచన నిస్తే గాని దేశసమస్యలు పరిష్కారంకావు

యుద్ధానంతర నిర్మాణ కార్యక్రమంలో రాయలసీమలోని ఖనిజసంపదను వృద్ధి చెయ్యాలి. ఆంధ్రదేశంలోనూ, దక్షిణ భారతదేశంలోనూ పరిశ్రమల ప్రారంభించి ఆంధ్రదేశంలో ఒక పరిశోధనాలయాన్ని నెలకొల్పాలి. ఆంధ్రదేశ వాణిజ్య పత్రిక సమస్యల్లో మన సంఘం చాలా శ్రద్ధ గనుపరచి ప్రశంసనీయమైన కృషి చెయ్యటం సంతోషకారణం. త్వరలోనే మన భవనయత్నం సఫలమై వచ్చేపాలున మనస్వప్నమంతలోనే మన వార్షికోత్సవాన్ని కొనసాగించ గలమని తలస్తాను. నేను అధ్యక్షపదవినుంచి విరమించినా, ఓపినంతవరకు మీరుకోరిన సహాయాన్ని చెయ్యి సర్వదా సంసిద్ధుడను.

సూర్యనారాయణ పర్గము

రాబోవు సంవత్సరానికు శ్రీ సి. శేషాచలం చెట్టిగారు అధ్యక్షులుగనూ, ఉపాధ్యక్షులుగ శ్రీయుతులు గుంటూరు నరసింహారావు, బెజవాడ రామచంద్రారెడ్డి, న్యాపతి రామరావుగారలు: మద్రాసు వాసులు కాని వారి స్థానాలకు శ్రీ తేటవర్తి వెంచు పున్నయ్య (రాజమహేంద్రవరం) శ్రీ పుప్పటూరు వెంకటపున్నారావు (గుంటూరు) శ్రీ డి. మునిత్నం నాయుడు (తిరుత్తణి) శ్రీ యు. కామరాజు (విజయనగరం) కె. ఎస్. సుబ్బయ్య (ప్రొద్దుటూరు) గారలు ఏకగ్రీవముగ ఎన్నుకోబడిరి. అనుబంధ సంస్థల తీరుపట్టునకు శ్రీ జలగం సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీ కె. ఎల్. నరసింహారావుగారలు ఎన్నుకోబడిరి. వీరుగాక మరి 15 మంది కార్యవర్గమున కెన్నుకోబడిరి.

వింత

శ్రీ నారాయణదాస్ గిరిధరదాస్ గారి గౌరవార్థం నిన్నసాయంత్రం వై. ఎం. ఐ. ఎ. లో సంఘసభ్యులు విందుచేశారు. శ్రీ ఎతిరాజులు చెట్టిగారు వీరమణాధ్యక్షత వహించగా గిరిధరదాస్ గారికి, మణాధ్యక్షులు శ్రీ వి. కేశవులం చెట్టిగారికి పుష్పమాలలు వేశారు. శ్రీ వి. రాజులు చెట్టి, శ్రీ అదిశేషు, శ్రీ కె. సుబ్బయ్యనాయుడు మున్నగువారలు దాస్ గారి గుణగణాలను, వారు సుమారు రూ. 1000 విలువ చేసే గ్రంథాలయాన్ని, ఆఫీసుకు పరికరాలను విరాళంగా ఇచ్చారనీ, శ్రీ వాడ్లమూడి కేశేశ్వరశాస్త్రులుగారితో బాటు ఆంధ్రవాణిజ్యసంఘాన్ని పెంచి పెద్దదేసి వృద్ధికి తెచ్చినవారనీ చెప్పారు. శ్రీ గిరిధరదాస్ గారు కృతజ్ఞత తెలుపుతూ ఆంధ్రవాణిజ్యసంఘాన్ని తాము మరచిపోలేమనీ, శ్రీ శేషాచలం చెట్టిగారి చేతుల్లో అది దినదిన ప్రవర్ధమానమై విరాజిల్లగలదనీ ఆశిస్తున్నామనిరి.

శ్రీ స్వామినాథన్ కేసు

రాజమహేంద్రవరము, సెప్టెంబరు 9: శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్, కె అచ్యుతరామయ్యగార్లమీద నేబడిన క్రిమినల్ కేసులో తూర్పుగోదావరిజిల్లా సెషన్సుజడ్జిగారు బహుమతిద్వారా స్వామినాథన్‌గారి నేటుమెంటును 7, 8 షేడీలలో రికార్డుచేసిరి జడ్జిగారు ప్రశ్నింపగా తమ పక్షమున సాక్షులు నెవ్వరిని పరీక్షింపమని శ్రీ స్వామినాథన్‌గారు చెప్పిరి. రెండవ ముద్దాయి శ్రీ అచ్యుతరామయ్యగారి స్టేటుమెంటును 8 వ షేడీ మధ్యాహ్నము నుండి జడ్జిగారు రికార్డుచేయుచున్నారు. (స్వ వి.)

మోసపు డిగ్రీలు

మదరాసు, సెప్టెంబరు 9: పి. కె వెంకటేశం అను నాతడు 1937 నుండి 1942 వరకు ప్రజలను మోసంచేసి, కవిభూషణ, బి. ఎ., ఎం ఎ. అను అమెరికా డిగ్రీలు యిప్పిస్తానని చెప్పి పుదుక్కోటలో, మదరాసు తంబుచెట్టివీధిలో కాలేజీలుపెట్టి రూ 10000 వసూలుచేసెను గనుక, అతన్ని రెండేండ్లవరకు సత్ప్రవర్తనకై నిర్బంధించియుంచాలని కోరుచు పోలీసువారు ప్రధాన మేజస్ట్రీటుకోర్టులో పిటిషను దాఖలు చేసిరి. వెంకటేశం ఏప్రిలు 18 వ తేదీ అరెస్టుచేయబడి జామీనుపై విడుదల చేయబడెను.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 11:

వేరుసెనగ: (531 పౌ॥ దా॥ 1 కి ఎక్సు రోడ్డు గిడ్డంగులు) ప్రాథమికము పెషిడియన్సు విడాలు ఆఫీసువెం 67-4-0. 68-4-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు టాంకు 500 పౌను గలది) 1 కి చెక్కుచేరకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సర్వీసాన్సు రోడ్డు 160-0-0 కొబ్బరినూనె 38 పౌను గల టిన్ 1 కి 18-8-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: కొబ్బరిరకం కొబ్బరికాయకి 95-0-0. 105-0-0: ఆముదము (బెస్ట్ రిఫైండు) ఎక్సు పెల్లరు ఇంగ్లీషు టాంకు 500 పౌనుగలది 11 వ రకం 190-0-0

తమలపాకులు: కాన్పురు 47-5-6. 47-6-9: బంగారు, మెంపి: సవరను 1 కి (ఎల్లిరకము) 48-4-0 పెద్దబంగారు తులం 72-12-0: సీమమెంపి తులము 100 కి (కెపె) 130-0-0 తులం మెంపి 1 కి 1-5-0.

సేల్స్‌టాక్సు ప్రత్యేకం

నూలు ధరలు

మదురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 13-14-0. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 10-0-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 18-7-9. 80 నెం. బూడిదెరంగు (5 పౌ) 25-8-6. కొయంబత్తూరు మిల్సు: నెం. 20½ కంటోడియా (10 పౌ) 13-15-0. 40 నెం. కామచేను (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కొత్తారి మొదటిరకం (5 పౌ) 18-7-9. 60 నెం కొర్పిన్ (5 పౌ) 18-7-9. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25-8-6. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 37-6-6.

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, సెప్టెంబరు 11:

వెండి హాజరు	128-12-0
,, సెటిల్మెంటు వాయిదా	127-8-0
బంగారు హాజరు	72-4-0
,, సెటిల్మెంటు వాయిదా	72-0 0
సవరను	48-8-0

'ప్రభాత్'లో రామశాస్త్రి

1772 లో విశ్వనాథరావు గతించిన తరువాత, పాలెగాళ్ళు యుద్ధాన్ని మించిన విపత్తు మహారాష్ట్రులకు సంభవించింది. మాధవరావు అనంతరం విశ్వనారాయణరావు గద్దెనెక్కాడు. కాని, సంవత్సరం మునిగేలోపలనే అతడు వధింపబడినాడు. నారాయణరావు పినతండ్రి రఘునాథరావు విశ్వ భార్యాలోలుడై, రాజ్యలోభం చేత భార్య పన్నిన పన్నాగాన్ని విని, నారాయణరావు హత్యను పురికొల్పినట్టు ప్రసిద్ధి. ఈ ఘోరపాప మహారాష్ట్రజాతిని అట్టుడికించినట్టు ఉడికించింది. కాని, ఒక్కరుకూడా నాతకులను వేలుపెట్టి చూపి, అధిక్షేపింపలేకపోయినారు విశ్వ పరిపాలనలో ప్రధాన న్యాయమూర్తి రామశాస్త్రి ఒక్కడుమాత్రమే ఈ పని చేయుటకు గాడు- రఘునాథరావు విశ్వ నిందితుడని రామశాస్త్రి రుజువుచేసి, మహారాష్ట్ర ప్రఖ్యాతి పొందుకొన్నాడు. ప్రతిభాశాలియగు ఈ రామశాస్త్రి చరిత్రను ప్రభాత్ ఫిలిం కంపెనివారు ఆత్యద్భుతంగాన, దర్శనీయంగాను తయారుచేశారు. ప్రభాత్‌లో రెండో వారం ప్రదర్శింపబడుచున్నది.

* * *

స్టోర్సులో ఎలక్ట్రిసిటీ

ఈ నెల 15 తేదినుంచి బొంబాయిలోకేసు వారి యూనిటీబాబో అను హిందీచిత్రం ప్లాజా టాకీసులో ప్రదర్శింపబడుతుంది. చాలాకాలం ఫిలిములో కనపడనిది దేవికారాణి తిరిగి ఈ చిత్రంలో నాయికాపాత్ర ధారణం చేసింది. ఈ మెట్రోడు హైరాజ్, పృథ్వీరాజ్, ముంతాజ్ అలీ, సూర్యాలు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

వేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

భరతఖండ మంతయు సంచరించి, అనేక తీర్థక్షేత్రములు భక్తులను సాధులను సేవించి విజ్ఞానమార్జించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాళీభాషలలో మహాపండితులైనట్టిన్నీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారి రచించినారు. దళసరికాగితాలు. కాలికో బైండు. రు. 6-0-0 ముందే పంపి రైలుస్టేషన్ పేరు తెలుపువారికి ఖర్చులు మేమే భరించి పుస్తక మంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి, అని వ్రాసేది.

ప్రకటన

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

తిరుపతిలో బ్రహ్మోత్సవము 1944

ప్రయాణీకులకు తెలియుటకుగాను, పై ఉత్సవసందర్భమున మద్రాసు గవర్నమెంటు, యెడ్యుకేషన్ అండ్ పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటువారిచే జారీ చేయబడిన నిషేధవుత్తరువు దిగువ నుదహరింపబడినది.

భారతదేశరక్షణ నిబంధనలలో రిస-బి రూలుయొక్క సబ్‌రూలు (1) నల్లయోర్పడిన అధికారము ననుసరించి, మద్రాసు గవర్నరుగారు యిందుమూలమున తెలియపరచున దేమనగా, మద్రాసు అండ్ సదరన్ మరాటా రైల్వేయొక్క పాకాల-వెంకటగిరి, కోమారు-నగరి సెక్షనులమీదనున్న స్టేషనులకు ప్రయాణము చేయగోరు ప్రయాణీకులు 16-9-1944 నుండి 28-9-1944 వరకు (రెండురోజులు సహా) తిరుపతిలోని బ్రహ్మోత్సవమునకుగాక తాము వ్యాపారమునిమిత్త ప్రయాణము చేయుచున్నట్లు సదరు రైల్వే అధికారులకు సంతృప్తికరముగా సంజాయిషీ యిచ్చినచో తప్ప, వారు, ఆ రైల్వేమీద ప్రయాణము చేయుటకు అనుమతింపబడరు.

(గవర్నరుగారి ఉత్తరువు ననుసరించి)

Fort St. George
Madras- 31-8-14

C. O. COOREY,
Dy. Secretary to Government.

స్వస్తికా బ్రాండ్ బండ్లటైరులు

టోంగా రబ్బరు

ఖడ్గ మృగచర్మమంత గట్టిగా వుండి, టెన్సిన్ బాలంత లేలికగా నుండును.

వాటితో మీ టోంగా మెత్తగా నడచును.

అవి చాలకాలంగా దివ్యంగా పనిచేయును. ఖరీదు చౌక.

మీ టోంగా బండికి యీ బ్రాండ్ టైరును అమర్చుకొనుడు.

గరుకుసేలమీదను మెత్తని సేలమీదను సమంగా నడచును.

THE EAST INDIA RUBBER WORKS LTD. PRODUCT.

డిస్ట్రిబ్యూటర్సు:

బసంత్ గోకేల్ అండ్ కో

గాంధినగర్, బెంగుళూరు సిటీ.

'కల్పక' బట్టల సబ్బు

బట్టలఖర్చులయొక్కయు యింటిఖర్చుల అంచనాయొక్కయు సమస్యను 'కల్పక' సబ్బు పరిష్కరించును. ఈ సబ్బునుకొని డబ్బు ఆదా చేసుకొనండి.

ఇప్పటినుండే 'కల్పక' గుడ్డలసబ్బు వాడకమును అలవరచుకొనండి.

KALPAKA OIL MILLS, LTD.,
Edacochi P. O. (Cochin)

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.

స్థాపితము: 1923. — హెడ్డాఫీసు: మచిలీపట్టణము.

అనుమతి పొందిన మూలధనము	....	....	రు. 25,00,000
జారీచేసి, చందా వేయబడిన మూలధనము		....	,, 16,31,900
చెల్లించిన మూలధనము	....	....	,, 8,47,710

మొత్తము వ్యాపారధనము ఒక కోటిరూపాయలకు హెచ్చినది.

పరిపాలకవర్గము:

1. పంచర్ల రామబ్రహ్మగారు (చైర్మన్) 2. రావుసాహెబ్ చోడా వేంకటరత్నయ్యగారు 3. గోపాటి లక్ష్మీనారాయణ పంతులుగారు 4. పిల్లారిశెట్టి సుబ్బారాయుడుగారు 5. తాడి పర్తి నాగసోమరావుగారు 6. పాలపర్తి రంగారావుగారు 7. మాడేటి శేషగిరిరావుగారు 8. మాటూరి లక్ష్మీనారాయణశాస్త్రిగారు 9. దారా విశ్వేశ్వరరావుగారు 10. పంచాదుల ధాన్యశాస్త్రిగారు 11. తేపాల సర్వనారాయణమూర్తిగారు 12. తాడేపల్లి శ్రీరాములుగారు (మేనేజింగు డైరెక్టరు)

జనరల్ మేనేజరు

వారణాసి సుబ్రహ్మణ్యేశ్వరరావు ఎం.ఏ. బి.కాం., ఎల్.ఎల్.బి., సి.డబ్ల్యు.ఐ.సి.

బ్రాంచీలు అండ్ సబ్ ఆఫీసులు:

అనకాపల్లి, బెజవాడ, గవర్నరుపేట (బెజవాడ), కాకినాడ, నీరాల, పర్చూరు, యేలూరు, గుంటూరు, బ్రాడీపేట (గుంటూరు), గుడివాడ, నరసారావుపేట, నెల్లూరు, ఒంగోలు, రాజమండ్రి, సాదులోరు, తెనాలి, విజయనగరము.

యిండియా అంతటను యేజన్సీలు కలవు.

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము నిర్వహింపబడును.

వివరములు బ్యాంకుయొక్క యే ఆఫీసుకైనను వ్రాసి తెలిసికొనగలరు.

కేశలావణ్యాలంకార రహస్యము

చాల యుగములనుంచి ఇప్పటివరకు అన్ని దేశము లందును మానవుల నిత్యజీవితములో వివిధమైన కేశాలంకారము లన్నియు మిక్కిలి ప్రాముఖ్యం వహించి యున్నవి. మొహంజాదారోవద్ద తొలపిన దాంట్లోనించి, మన హిందూ దేశములో 5000 సంవత్సరముల క్రిందట నుండి ఇట్టి నాగరికత లక్షణములు ప్రారంభించినవని స్పష్టమవుతున్నది. అందువలననే నేడుగూడా కాంతితో మెరసెడు కేశములు నూతన సౌందర్యము చేకూర్చును.

టాంకో కొబ్బరితలనూనె, షాంపూ

A TATA PRODUCT

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.

T. H. 4255

100 సంవత్సరములనుండి ప్రసిద్ధిచెందిన

పణ్ముగం నశ్యము

ప్రపంచమునందు దీనికిమించినది లేదు

మార్క్

100 సం॥రము మునుపు మద్రాసునందు మొదట జన్మించి, జగత్ప్రసిద్ధి బడసిన మా అసలు పణ్ముఖం నశ్యమును వాడువారలకు ఆనందము, చురుకుదనము కలుగుచున్న విషయము అందరికి తెలిసియేయున్నది. ప్రతిదినము నూతులకొలది పార్సలులు తపాలద్వారాను, రైలుద్వారాను పోవుచున్నవి నశ్యము శ్రేష్ఠతమమైనదిగా నుండుటచేతనే మా ఏజంటులకు మంచికీర్తినిచ్చి, ఉపయోగించువారలకు ఆనందమునిచ్చి హిందూదేశమందు అంతటను మిక్కిలి ఖర్చుచున్నది. ఇదివరకు వాడనివారు మా పణ్ముఖం నశ్యము తెప్పించి ఉపయోగించి, ఆనందించుడు.

ఎస్. సాంబశివపిళ్లై, హెడ్ క్లార్క్, గార్జయట్ ఫ్యాక్టరీ అరవంగాడు నుండి వ్రాసినది:-నేను 84 సం॥రముల నుండి అసలు పణ్ముఖం నశ్యమునే వాడుచున్నాను. దాని గుణము ఇప్పటివరకు కొంచమైనను మారలేదు.

కె. వి. రంగస్వామి అయ్యర్ వర్తకుడు వ్రాసినది:-నేను 12 స॥రముల నుండి అసలు పణ్ముఖం నశ్యమును ఉపయోగించుచున్నాను. అది మిగిలిన నశ్యములకంటే గుణమునందును సువాసనయందు శ్రేష్ఠమైనదని నా యభిప్రాయము.

ఎస్. కె. సుగంధనశ్యము.

దీనిచే జలుబు, ఒంటితలనొప్పి, పోటు మొదలగు కంఠమునకు పైబడిన 103 వ్యాధులు అతిత్వరితముగా నశించును. మరియు ముక్కుపొడియందు సుగంధనశ్యము ఒకటి రెండు చిటికలు వేసి కలిపిన అంతయు సువాసనగా యుండును.

వివరములకు:-ఓరిజినల్ పణ్ముగం స్నఫ్ కంపెనీ,

పో. బా. నెం. 140, మదరాసు.

డబ్బు కొనగలిగిన శ్రేష్ఠమైన సిగరెట్లు



లక్ష్మమైన వర్జీనియా పొగాకుయొక్క పుష్టకరకమునుండి తయారుచేయబడినది. విల్స్ నేవికట్ సిగరెట్లు కేవలము వర్జీనియాపొగాకుతోనే చేయబడినవి. చట్టముప్రకారం అనుమతింపబడిన గరిష్ఠప్రమాణములో, అమెరికన్ పొగాకుగూడ కలుపబడినది.



WILLS's Navy Cut CIGARETTES

10 సిగరెట్లు 4 అ.

స్థానికమైనట్టిగాని రాష్ట్రీయమైనట్టిగాని పన్నుగల చోట్ల అధికము.

W. D. & H. O. WILLS. BRISTOL & LONDON.

NC/16

నిధిసమర్పణోత్సవం సేవాగ్రాంలోనే

కస్తూరిబాయి స్మారకనిధి ధర్మకర్తల సన్నాహాలు

బొంబాయి, సెప్టెంబరు 10: కస్తూరిబాయి స్మారకనిధి ధర్మకర్తలు వసూలుచేసిన ద్రవ్యనిధి సమర్పణోత్సవం అక్టోబరు 2 వ తేదీనాడు సేవాగ్రాంలోనే జరుగనున్నదని యునైటెడు ప్రెస్సువారికి రూఢిగా తెలియవచ్చింది. ఇంగ్లీషు పంచాంగం ప్రకారం ఆ నాటికి గాంధీగారికి 75 వ సంవత్సరం దాటి 76 వ సంవత్సరం పడుతుంది.

నిన్నటిరోజున గాంధీగారి అధ్యక్షతక్రింద సమావేశమైన కస్తూరిబాయి స్మారకనిధి ధర్మకర్తల సభవారు సదరు నిధి ధర్మకర్తలనుండి అయిదువందలిని ప్రత్యేకించి ఒక సంఘంగా ఎన్నుకొన్నారనీ, ఈ నిధి వసూళ్లపని త్వరగా ముగించి భారం వారిపైన పెట్టి వారనీ, ఈ పనికి అవసరమైన రోజువారీ కర్మకాండలను నిర్ణయించుకొనే సమయంలో వారికి సర్వాధికారాలూ ఇవ్వబడినవనీకూడా యునైటెడ్ ప్రెస్ వారు ఆకట్టారు.

వసూళ్లు

మొన్న ఆగస్టు మాసాంతానికి, వర్ధా నాలయి వసూలు కావలసి యున్న రూ 10, 73,000 లతోసహా 56, 70,000 రూపాయలు వసూలైనవనీ, సెప్టెంబరు మాసాంతానికి 75 లక్షలూ కచ్చితంగా వసూలవుతాయని తనకు గట్టి నమ్మకమేననీ, 75 లక్షలు కాదు యింకా అంతకుమించిపోయినా పోవచ్చుననీ యీ నిధితాలూకు కార్యదర్శి ఎ. వి. ఠక్కరుగారు యునైటెడ్ ప్రెస్ విలేఖరికి చెప్పారు. మొత్తం పూర్తిగా బొంబాయి ప్రధానకార్యాలయానికి చేర్చడానికి అక్టోబరునెల అంతా పట్టవచ్చునని కూడా ఆయన చెప్పారు.

ఈనిధి మొత్తం లో నుంచి తమ తమ పాలికవచ్చే నాలుగింట మూడు వంతుల మొత్తాలతో ఆయా స్థానికసంఘాలు యెటువంటి యెటువంటి సంస్థలను స్థాపించి నిర్వహింపవచ్చునో కూడా నిన్నటి సభలో సాకల్యంగా చర్చింపబడినట్టు తెలిసింది. యీ దిసువ పేర్కొన్న సంస్థలు ప్రారంభిస్తే కలిగే ఉపయోగానుపయోగాలుకూడా నిన్నటి సభలో చర్చింపబడినవి: 1 ప్రసూతి గృహాలు, 2 స్త్రీలకూ బాలబాలికలకూ చికిత్సాలయాలు, 3 స్త్రీలకూ బాలబాలికలకూ పారిప్రామిక విద్యాలయాలు, 4 అనాథశరణాలయాలు, 5 చితంతు శరణాలయాలు. కేంద్రకార్యాలయం వారి పాలికవచ్చే మొత్తంతో కొన్ని పెద్ద పెద్ద సంస్థలను ప్రారంభించే విషయం కూడా నిన్నటి సభలో చర్చింపబడినది.

నిన్నటిసభకు గాంధీగారు గాక ఈ దిసువవారు హాజరైయుండిరి. సర్ పురుషోత్తమదాసు ఠాకూర్దాసు, జె ఆర్. డి తాతా, అంబాలాల్ సారాభాయి, సి. రాజగోపాలాచారి, శ్రీమతి సరోజినీనాయుడు, కె యం మున్షీ, శాంతి కుమార్ మొరార్జీ, దేవదాసుగాంధీగార్లు. ప్రత్యేకాహ్వానాలపై వచ్చిన మరి ముగ్గురు పెద్దలుకూడా (అందులో బొంబాయి కమిటీ అధ్యక్షులైన ప్రాణలాల్ దేవకరణ్ నాంజీగారొకరు) నిన్నటి చర్చల్లో పాల్గొన్నారు.

మెక్సికోలో కుంభవర్షంవల్ల నష్టం

మెక్సికోపట్టణం, సెప్టెంబరు 10: మెక్సికో అఖాతము ఒడ్డుపొడుగునా, నాల్గురోజులు కుంభవృష్టి కురిసిందని నిన్న (ఆదివారం) ఒక వార్తవచ్చినది. పసిఫిక్ కోస్తా పట్టణాలన్నీ కొట్టుకపోయినవి వేలకొలది ప్రజలకు నిర్వాసితులుకూడా పోయింది. పంటలన్నీ తుడిచిపెట్టుకు పోయినవి. ఒక్క పర్రల్, చిహువా అనే ప్రదేశాలలో మొత్తం 100 మంది చనిపోయారని, 150 మంది కనిపించుటలేదని అంచనా వేయబడినది.

ఫాన్‌క్లూగ్ మరణవార్త

రోమెల్‌కు గాయాలు

లండను, సెప్టెంబరు 9: ఫాన్‌క్లూగ్ మరణించాడనీ, మార్షల్ రోమెల్ తీవ్రంగా గాయపడ్డాడనీ బెల్జియంలో బ్రిటిషు ద్వితీయ సైన్యంతో వున్న రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. ఈ విషయాన్ని ఖైదీగా చిక్కిన జర్మనుసేనాని ధృవపరచస్తున్నాడట

జర్మనుసేనాని తెలుపుతున్న విషయాలు ఇవి:

"ఫాన్ క్లూగ్ ఫలెయిసీ చక్రబంధంలో 24 గంటలసేపు చిక్కుబడి నరకబాధ అనుభవించాడు. తప్పించుకొని తన కార్యాలయానికి చేరేసరికి తనను బర్తరఫు చేసినట్లు తెలియవచ్చింది. ఫలెయిసీదగ్గర తగిలిన గాయాలవల్లనే ఫాన్ క్లూగ్ చివరకు మరణించాడు. రోమెల్ కూడా తీవ్రంగా గాయపడ్డాడు. బ్రూడ్‌స్టాట్ పట్టణంలో స్వస్థత చేకూర్చుకుంటున్నాడు ఇరుదు తిరిగి డ్యూటీలో చేరడానికి ఇంకా మూడు, లేక నాల్గు వారాలు పట్టవచ్చు."

ఫిలిప్పు ఉదంతము

న్యూఢిల్లీ వర్గాలు అభిప్రాయం

ఎన్నికల ప్రచారంకోసం పన్నిన పన్నాగమట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: "ఫిలిప్పు నిరేపక రేపెట్టిన తగాయిదా ఉదంతమంతా రిపబ్లికన్ కక్షివారు యెన్నికల ప్రచారంకోసం పన్నిన పన్నాగమేననే న్యూఢిల్లీ వర్గాలవారు ఇంకా వక్కాణిస్తున్నారు. లేకపోతే యెన్నడో 16 నెలల కిందట ఫిలిప్పు పంపిన నివేదికను ఇన్నాళ్లకి ప్పుడు అమెరికాలో కొత్త ఎన్నికల ప్రచారం మమ్మరంగా సాగేరోజుల్లో సరిగా దొరకలదోచుకుపోయిన ఆర్మెల్లకు...అన్నట్లు ఇప్పుడు ప్రకటించడమేమిటని వారివాదన వారి ఊహాపోహలు ఇంకా ఇట్లా పోయాయి:" "అమెరికాకు వెళ్లేదారిలో ఫిలిప్పు చర్చిలుప్రధానిని కలుసుకొని, ఆయనతో ఇండియా సమస్యగురించి చర్చించినమాట వాస్తవమే. అయితే దానికి చర్చిలు జవాబేమిటి? ఎదురికొన్ని పొగపీల్చులూ పొగ విడుపులు, మూతి ముడుపులున్నూ' అందుమీదట ఫిలిప్పు ఏమి చేసినాడు? నోరు మూసుకొని పోయిట్టుగా పోయి, మళ్లీ యథాప్రకారంగా ఇండియాలో రూజ్వెల్టు ప్రతినిధిగా వుటూ, మధ్యలో ఇంకొక హోదా సంపాదించి లండనకు వెళ్లాడు అప్పుడు మళ్లీ చర్చిలుప్రధాని ఏమి చేశాడు? రూజ్వెల్టు గొంతు చించుకొని, అట్లాంటికు ప్రణాళిక యావత్పపంచానికీ వర్తిస్తుందని ఒక వంక ఘోషిస్తూ వున్నా కూడా ఆ మాటలు పెడచెవిని పెట్టివేసి అట్లాంటికు ప్రణాళిక ఇండియాకు వసే మినా వర్తించదని ఘంటా ఘోషంగా ప్రకటించాడు. రూజ్వెల్టు నిర్వచించిన నాలుగు స్వాతంత్ర్యాలలోనూ రెండు స్వాతంత్ర్యాలను మాత్రమే చర్చిలు ఆమోదించాడు. అటుతరువాత చర్చిలు రూజ్వెల్టులు ఎన్నిసార్లో కలుసుకున్నారు. కానివారి వైఖరుల్లోనూ, పరిస్థితిలోనూ మార్పేమీ బొత్తిగా కనబడలేదు. అంటే ఏమన్నమాట? ఇండియా సంగతి కేవలము బ్రిటనుకు మాత్రమే సంబంధించిన కుటుంబ వ్యవహారమని అమెరికా ఆమోదించినట్లేగా? అమెరికావారినుంచి లేనిపోని ఆశలేమీ పెట్టుకోవద్దని ఎ. డి. ప్రభుగారు యిండియాకు తిరిగివచ్చిన తర్వాత తన దేశీయులకు హితోపదేశం చేస్తూ కావించిన ప్రకటన పై అభిప్రాయాన్నే బలపరుస్తున్నది. నిజానికి, ఆర్థికమహాసభలో అమెరికా ప్రదర్శించిన వైఖరికూడా భారతీయులు పెట్టుకొన్న ఆశలకు అనగుణంగా కనబడలేదు ఏతావతా, మాకు తోస్తున్న దేమిటంటే? ఈ ఫిలిప్పుతగాయిదా ఎలాపుట్టిందో అలాగే మాసిపోతుంది. తప్పదు. ఇకభారతదేశపు మోచనమంటారా, అది యుద్ధం చేస్తున్న విధరాజ్యాలవారి మధ్యనండ గలిగే ఏకీభావంమీద ఆధారపడివుంటుంది. దూరదృష్టితో జూస్తే నేటి గాంధీ-జిన్నా సమావేశం సమైక్య పథాకు తొక్కుతున్న పెట్టుగానే కనబడుతున్నది." (స్వ. వి.)

ఎమెరీగారి ఉరుదు పాండిత్యం

భారతసైనికులకు ఉద్బోధ

లండను, సెప్టెంబరు 10: ఇటలీ యుద్ధరంగాలలో పర్యటన మొనర్చుచున్న ఇండియామంత్రి ఎమెరీగారు ఒక గూర్ఖా సైనికదళాన్ని తనిఖీచేసిరి. యుద్ధానంతరం సైనికులకు తగు సౌకర్యములను కలుగజేయుటకై ప్రభుత్వమువారు తయారుచేయుచున్న ప్లానులను వివరిస్తూ ఎమెరీగారు ఉరుదులో ఉపన్యసించిరి. తన ఆయాపాలతో 70 సంవత్సరముల క్రితం తా నీభూమి నేర్పుకొననియు, ఆభూమిలో మాట్లాడడం మరచిపోయి ఎన్నో సం॥రాలైనదనియు, మరల ఇప్పుడు మాట్లాడుచుండెననియు, భూమిలోని తప్పులను పాటింపవద్దనియు ఎమెరీగారు చెప్పిరి.

వార్తాప్రచురణ స్వాతంత్ర్యం

న్యూయార్కు, సెప్టెంబరు 10: శాంతి రక్షణకు వార్తాప్రచురణ విషయమై పూర్తి స్వాతంత్ర్యముండుట ఒక సాధనమను ఉద్దేశముతో ప్రపంచములోని అన్ని రాజ్యములు ఈ సిద్ధాంతాన్ని అంగీకరించి అమలుజరుప అమెరికా ప్రభుత్వమువారు ఒక ప్రణాళిక తయారుచేసిరనియు దీనిపై అభిప్రాయం తెలిసికొనుటకు త్వరలోనే ఈప్రణాళిక ఇతర మిత్రరాజ్యములకు పంపబడుననియు తెలియుచున్నది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనెట్ ఎన్నికలు

గుంటూరు, సెప్టెంబరు 8: శ్రీయుతులు ఆత్మకూరి గోవిందాచారి, బిక్కిన వీరాస్వామి గారలు లెజిస్లేటివ్ కౌన్సిల్ నియోజకవర్గంలో ఆంధ్రవిశ్వవిద్యాలయ సెనెటుకు ఎన్నకోబడిరని రిజిస్ట్రార్ గారు తెలియజేస్తున్నారు.

లక్నోమహిళా విద్యాలయంలో బాలికలసమ్మె

పాఠశాలమూసివేతకు అధికారుల తీర్మానం

లక్నో, సెప్టెంబరు 10: లక్నో మహిళా విద్యాలయ విద్యార్థినులు పోరుదారి పట్టారు. మళ్లీ ఉత్తరువు చేసేవరకూ పాఠశాలను మూసివేయడానికి అధికారులు తీర్మానించుకొన్నారు.

పదిరోజులబట్టి సాగుతున్న ఈ సమ్మెకు కారణం కొత్త ప్రిన్సిపాలుకుమారి కల్యాణీ ఆచార్యగారు నియామకం ఈ ప్రిన్సిపాలు పదవికి ఇప్పుడు వైస్‌ప్రిన్సిపాలుగానున్న శ్రీమతి పి. ఘోష్‌గారే యుండించి పైకి లాగవలెనని సమ్మెదార్ల వాదన. శ్రీమతి ఘోష్‌గారు నిన్న మొన్న ఈ కొత్త ప్రిన్సిపాలు నియామం జరిగేవరకూ దాదాపు ఐదుసంవత్సరం పట్టి ప్రిన్సిపాలు పదవిని నిర్వహిస్తూ వచ్చారు.

కళాశాలా నిర్వాహక సంఘంవారు మొన్న గురువారంనాడు సమావేశమై శ్రీమతి ఘోష్‌గారిని, మరియిద్దరు అధ్యాపకురాండ్రనూ సస్పెండుచేయడానికి నిశ్చయించారు. ఆ ముగ్గురూ తెరవెనుక వుండి ఈ సమ్మెకు కుమ్మక్కు ఇస్తున్నారని వారి అభిప్రాయం. తరగతులకు వెళ్లకుండా ఇంకా సమ్మె సాగిస్తూనే వున్నట్టయితే వారిపై క్రమశిక్షణకుగాను తగినచర్య తీసుకోబడుతుందని సమ్మెదార్లకు గూడా హెచ్చరిక చేయబడింది.

నిన్నరాత్రి మళ్లీ నిర్వాహక సంఘంవారు సమావేశమై, ఉరు ఉత్తరువువరకూ పాఠశాలను మూసివేయడానికి నిశ్చయించారు. సమ్మె మానమని విద్యార్థినులకు నచ్చజెప్పడానికై నిర్వాహకసంఘంలోని ముగ్గురు సభ్యులు నిన్న పగలు కళాశాలకు వెళ్లినప్పుడు అక్కడ జరిగిన దౌర్జన్యసంఘటనల తదనంతరమే నిర్వాహక సంఘంవారు అకస్మాత్తుగా ఈ నిర్ణయానికి రావలసివచ్చింది.

నిర్వాహక సంఘంవారు జారీచేసిన ప్రకటనను బట్టిమాన్తే అలాచెల్లిన ముగ్గురు సభ్యుల్లో ఒకరు గదిలోదూరి తలుపులు బిడాయించుకోవలసి వచ్చిందట; మరి యొకరు కాగ్లశు బుద్ధిచెప్పి పలాయనం చిత్తగించవలసివచ్చిందట; మూడవ ఆయనను తప్పించుకొని పారిపోయే లోపుగానే విద్యార్థినులు చుట్టుముట్టివేసి దిగ్బంధనం చేసి పద్మవ్యూహంలో పెట్టారట. ఇంకొక విద్యార్థినులగుంపు వెళ్లి, అక్కడ గదిలో దూరి తలుపులు వేసుకొని తపిస్తున్న సభ్యునిమీదికి పడ్డారట తలుపులు పగలగొట్టడానికి యత్నించారట తలుపులు పగలగొట్టలేకపోయినారు గాని కిటికీ రెక్కలను బద్దలుకొట్టలిగారట. ఆకిటికీ గుండా అక్కడనే ఒక టేబిలుపైనున్న ఒక బరువుగాతిని తీసి విసిరారట. అది గురి తప్పిందికాబోలు! ఒక పింగాణంటను తీసి మళ్లీ విసిరారట. అది సూటిగాపోయి ఆపెద్దరుషి ముక్కును తెగిలి పెదరగట్టిదట.

ఆ తరువుందే ఒక రోజున విద్యాలయపరిసరాలలోని విద్యార్థినులు, 50 మందికి పైగానే, కొత్త ప్రిన్సిపాలుగారి యామకాన్ని అసమ్మతి సూచకంగా నిరశన వ్రతం కూడా పట్టారట.

క్విబెక్ సమావేశం

1 వ పేజీ తరువాయి

కట్టుదలగానూ వుందని మరోసారి గట్టిగా అమెరికా అధ్యక్షునికి నచ్చచెప్పడానికి చర్చిల్ ఈ సమావేశాన్ని సూచించాడని క్విబెక్‌లో అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది.

వెనుకటి సమావేశాలు

ఇంతకుముందు రూజ్‌వెల్టు, చర్చిల్ ప్రభృతులు తొమ్మిది పర్యాయములు కలుసుకున్నారు. వీరిరువురి ప్రప్రథమ సమావేశం 1941 ఆగస్టు 14, 19 తేదీల మధ్య అట్లాంటిక్ మహాసముద్రంలో ఒక బ్రహ్మాండమైన నౌకమీద జరిగింది. ఈ సమావేశ ఫలితమే అట్లాంటిక్‌చార్టర్ తరువాత ఆసంవత్సరం డిసెంబరులోనూ, 1942 జూన్ లోనూ వాషింగ్‌టన్‌లో రెండుదఫాలు సమావేశమయ్యారు. 1943 జనవరిలో నాలుగవదఫా కాసబ్లాంకాలో కలుసుకున్నారు. ఆ సంవత్సరం జరుపవలసిన సైనిక చర్యలన్నింటినీ ఈ సమావేశంలోనే చర్చించి నిర్ణయించారు. మేలో వాషింగ్‌టన్‌లో మరోసమావేశం జరిగింది. ఆ సంవత్సరం ఆగస్టునెలలో క్విబెక్‌లో మళ్లీ సమావేశమయ్యారు జపాన్‌పై సాగించవలసిన యుద్ధం గురించి ఈ సమావేశంలోనే చర్చించారు. నవంబరు 1943 లో మధ్యప్రాచ్యదేశాల్లో మూడు పర్యాయములు సమావేశమయ్యారు. కెయిరోలో జనరల్ చాంగ్‌కైషేక్‌కూడ వీరి సమావేశంలో పాల్గొన్నారు. టెహరాన్‌లో స్టాలిన్, రూజ్‌వెల్టు, చర్చిల్ సమావేశం జరిగింది

గత సంవత్సరం డిసెంబరులో వీరి 9 వ సమావేశం కైరోలో జరిగింది.

అమెరికాకు చర్చిలు వాగ్దానం

జపానును పూర్తిగ ఓడగొట్టుటకు అమెరికాకు బ్రిటను ఇవ్వగల సహాయం విషయమై పూర్తి వివరాలతో కూడిన ప్లానులు తయారుచేయబడినవి. ఈప్లానులు తగురీతిచేసిన ఉన్నతసైనికోద్యోగులతో నేటిదినం ఇరువురికి నచ్చిన చర్చిలుగారు 'ఒక్క సంవత్సరంలో జపానును పూర్తిగ నిర్వీర్యమొనర్చుటకు బ్రిటను అమెరికాకు సర్వవిధముల సహాయపడుదునని వాగ్దానం గావించిరి.

ఈడెను, హుల్‌గార్లు

బ్రిటను అమెరికా విదేశాంగమంత్రులు ఈడెను, హుల్‌గార్లు కొంతకాలం క్రిందట సాగిన పిమ్మట చర్చిలు, రూజ్‌వెల్టు సంభాషణలలో పాల్గొనెదరని తెలియుచున్నది. ఆదివారం ఉదయం మొదలు సాయంకాలం వరకు విమానములలోనూ రైళ్లలోను ఉన్నతోద్యోగులు క్విబెకు చేరుకొనుచునే యుండిరి.

విశాఖజిల్లాలో ఖామనివారణ

కలెక్టరుపద్దకు రైతు ప్రతినిధుల రాయబారం

విశాఖపట్నం, సెప్టెంబరు 11: ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ఎన్. వి. సుబ్బయ్యగారు, విశాఖజిల్లా కిసాను సభ కార్యదర్శి కె. హనుమన్నజోదుగారు, వి. సుందరరావుగారు ఉత్తర విశాఖజిల్లాలో పర్యటనమొనర్చి ఖామపరిస్థితులను తెలిసికొని నిన్నటిదినం యిచ్చటి జిల్లా కలెక్టరుగారిని సందర్శించి ఖామనివారణకై కొన్ని సూచనలు గావిస్తూ ఒక మెమోరాండమును సమర్పించిరి. జమీందారీ ప్రదేశాలలో చిన్న ఇరిగేషను ప్రాజెక్టులను ప్రభుత్వవారు ప్రారంభింపవలెననియూ, మహేంద్రతనయ అవకట్టుపని ప్రారంభింపవలెననియు ఈ మెమోరాండాలలో కోరబడెను. బియ్యపు రేషనుకోటా అధికముచేయవలెననికూడ వీరు కోరిరి.

కలెక్టరుగారు రాయబారుల విజ్ఞప్తిని సాంతంగా విని మైనరు ఇరిగేషను పనులు ఆప్పుడేకొన్నిచోట్ల ప్రారంభమైనవనియూ, పంటలపని ముగిసినపిమ్మట అవకట్టు పని ప్రారంభించువియమై ఆలోచనలు జరుగుననియు, ధాన్యం నిలవలేనందున బియ్యపురేషను కోటా అధికంచేయ వీలు లేదనియు చెప్పిరి. ఖామువల్ల బాధపడుచున్న ప్రదేశములకు వెళ్లి చూచుటకు ఖామనివారణకార్యములందు అధికారుల సహాయం పొందుటకు కలెక్టరుగారు అంగీకరించిరి.

12-9-44 Telegram Address — "DOVE MARK" ఫ్యాక్టరీ:— తిరుచినాపల్లి.

పావురంమార్కు వజ్రములు

నాణ్యమైన వస్తువు: సరసమైన ధర.

కోరినవారికి క్యాటలాగు ఉచితము.

జి. బాలకృష్ణనాయుడు అండ్ కో.,

మరాపు వ్యాపారము,

బిగ్ బజారు, :: తిరుచినాపల్లి.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

హెడ్ ఆఫీసు: మచిలీపట్టణము.

బ్రాంచీలు: కాకినాడ, సామల్‌కోట, బెజవాడ, గవర్నరుపేట (బెజవాడ) యేలూరు, రాజమండ్రి, నరసారావుపేట, ఒంగోలు, చీరాల, గుంటూరు, బ్రాడీపేట (గుంటూరు) విజయనగరం, నెల్లూరు, తెనాలి, దుగ్గిరాల, గుడివాడ, అనకాపల్లి.

1944 జూన్ 30-వ తేదీ నాటికి లెఖ్ఖల స్టేటుమెంటు

ఆస్తులు		రు.	అప్పులు		రు.
మూలధనము, రిజర్వులు	....	9,16,064	హాజరులో నగదు	....	16,04,976
లీనికొనని డివిడెండు	....	11,958	ద్యాంకర్లవద్ద కరెంటు అకౌంట్సులో నగదు	....	19,79,151
కరెంటు అండ్ కాల్ డిపాజిట్లు	....	29,45,788	గవర్నమెంటు సెక్యూరిటీలలో పెట్టుబడులు	....	17,43,325
హోం సేవింగ్సు డిపాజిట్లు	....	6,97,487	ఫిక్సెడ్ లోనులు	....	35,42,916
ఫిక్సెడ్ డిపాజిట్లు వగైరా	....	40,58,003	ఓవర్‌డ్రాఫ్టులు, క్యాష్ క్రెడిట్లు	....	12,35,533
నగదు సర్దుపిట్టెలు	....	1,10,093	కొన్న బిల్లులు. డిస్కౌంటుచేయబడిన లోకల్ బిల్లులు		6,65,051
సేవింగ్సు బ్యాంక్ డిపాజిట్లు	....	10,35,268	ఆఫీసు సామాను. స్టేషనరి	....	48,850
బిల్లర క్రెడిబట్లు. వెల్లించవలసిన బిల్లులు	....	3,04,799	దాఖలుచేయబడిన బిల్లులు	....	8,28,092
బుణములు. ఇతర బ్యాంకులనుండి ఓవర్ డ్రాఫ్టులు		4,72,792			
వసూలుకు చేరిన బిల్లులు	....	8,28,092			
బ్రాంచి అడ్జస్టుమెంటు అకౌంటు సహా బిల్లరలు		2,02,476			
లాభనష్టముల ఖాతా	....	65,074			
మొత్తము		రు. 1,16,47,894	మొత్తము		రు. 1,16,47,894

వారణాసి కృష్ణమూర్తి, జనరల్ మేనేజరు.

"మేము ఇండియాకు స్వాతంత్ర్యం కలుగజేస్తాము" అని జపానువారు ప్రచారం చేస్తుంటారు. వారిదేశంలోని ప్రజలకే ఎన్నడూ ఎట్టి స్వాతంత్ర్యము లేదు. అట్టివారు మనకు స్వాతంత్ర్యవాగ్దానం చేయడమేమిటి? ఇండియా ఆశయం స్వపరిపాలనము. యుద్ధానంతరము దీనిని బడయగలదు. జపాను నాయకులు యుద్ధానంతరులవారు. ఆసియాలోని ఇతర దేశాలపై ప్రాబల్యం కలిగియుండాలనేగాని, వాటికి స్వతంత్రం కలుగజేయడం తన ఉద్దేశంకాని దేశంయొక్క సహాయం ఇండియాకు వద్దు.

విజయము ద్వారా స్వాతంత్ర్యము

1019.T.G.

Edited, Printed & Published by S.Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras